
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 177 | ది. 17-9-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 177 | Date : 17-9-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## దేశంలో పాస్ పోర్ట్ జారీలో తెలంగాణ ఐదో స్థానం

**హైదరాబాద్, సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** దేశంలోనే పాస్పోర్ట్ జారీలో ఐదో స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం అఫ్జల్ గంజ్ ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ లో నూతన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ రియాజుల్ హసన్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశంలోనే మొదటి మెట్రో లో ప్రారంభమైన మొదటి పాస్ పోర్ట్ కేంద్రం ఎంజీబీఎస్ పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ప్రారంభించుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయంలో తెలంగాణలో 5 పాస్పోర్ట్ కేంద్రాలు ఉన్నాయని, బేగంపేట ప్రధాన పాస్ పోర్ట్ కేంద్రంగా నిలిచిందని అలాగే ఎంజీబీఎస్ , టోలిచౌకి , నిజామాబాద్ , కరీంనగర్ లలో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల లబ్ది

- యోగాంధ్ర తరహాలో జీఎస్టీ సంస్కరణలపైనా పెద్ద ఎత్తున ప్రచారం
- అభ్యంతరాల్లేని భూములను రెగ్యులరైజ్ చేయండి
- పారదర్శకతకు అద్దం పట్టేలా ఎక్సైజ్ శాఖ పనితీరు ఉండాలి
- ప్రజలకు మంచి చేస్తున్నాం... సంతృప్త స్థాయి పెరగాలి
- రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** అభ్యంతరాల్లేని భూములను రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రెవెన్యూ విభాగానికి వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం మేర ఆర్ఓఆర్ కు సంబంధించిన ఫిర్యాదులే ఉన్నాయి. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు వచ్చాయి. వివిధ ధృవీకరణ పత్రాలకు సంబంధించిన ఫిర్యాదులు, భూములు ఇలా వేర్వేరు అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. 22ఏలో భూములు పెట్టేయటం లాంటి చర్యల వల్ల ఈ దుష్ఫలితాలు వచ్చాయి. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ఇష్టానుసారంగా వ్యవహరించింది. ఇప్పుడా చట్టాన్ని రద్దు చేసి ప్రజల ఆస్తుల రక్షణకు వీలుగా చట్టాన్ని తెచ్చాం. భూముల్ని కాజేయడానికి 22ఏలో పెట్టి బ్లాక్ మెయిల్ చేశారు. రీసర్వే చేసి ఈ రికార్డులను సరి చేయాలి. నిర్దేశిత గడువులోగా వీటిని ప్రక్షాళన చేయాలి. వివిధ ధృవీకరణ పత్రాలకు సంబంధించి ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదు. కులం ఎవరిదీ మారిపోదు దానిని శాశ్వత ప్రాతిపదికన ఇవ్వాలి. నివాస, వయో ధృవీకరణ కోసం ప్రతీ ఏటా జారీ చేయొచ్చు. 2027 కంటే ముందే రీసర్వే ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రయత్నించండి. రికార్డులన్నీ ప్రక్షాళన చేయటమే లక్ష్యంగా పని చేయాలి. జియో ట్యాగింగ్, క్యూఆర్ కోడ్ కూడా పెట్టి రికార్డులు ఇస్తాం. గ్రామ కంఠంలోని ఆస్తులకు స్వామిత్వ పథకం కింద యాజమాన్య పత్రాలు ఇచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలి. సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోండి. రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి." అని ముఖ్యమంత్రి వివరించారు.

**ధరలు తగ్గిన విధానం ప్రజలకు తెలపండి..** "జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం ప్రతీ ఏటా కలుగుతుంది. పన్నుల తగ్గింపుపై ఈ నెల 19 తేదీన నోటిఫికేషన్లను జారీ చేసేలా కార్యాచరణ. గ్రామస్థాయి వరకూ ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలను ప్రజలకు తెలిసేలా ప్రకటన జారీ చేయండి. జీవిత బీమా, ఆరోగ్య బీమాపై ఇప్పుడు జీఎస్టీ లేదు. ఈ క్రమంలో యూనివర్సల్ హెల్త్ కార్డ్ పై ఏ మేరకు ప్రయోజనం కలుగుతుందో అంచనా వేయండి. జీఎస్టీ పన్నుల తగ్గింపు ప్రయోజనాలపై నెల రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి. యోగాంధ్ర విషయంలో ఎంత పెద్ద రికార్డు సృష్టించే దిశగా ఏ స్థాయి ప్రచారం చేశామో... జీఎస్టీ సంస్కరణల విషయంలోనూ అదే స్థాయిలో ప్రచారం చేయాలి. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 22 వరకూ ప్రజల్లో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ రూపొందించాలి. జిల్లాల నుంచి జీఎస్టీ, పన్ను ఆదాయాలు ఎలా ఉన్నాయన్న దానిపై కూడా పర్యవేక్షణ చేయండి." అని సీఎం పేర్కొన్నారు.

**ప్రజల సంతృప్తే ముఖ్యం..** "ఆదాయాలు తగ్గకుండా జిల్లా కలెక్టర్లు ఫోకస్ పెట్టాలి. ముఖ్యంగా మైనింగ్ ఆదాయంలో ఏ జిల్లాలు వెనుకంజలో ఉన్నాయో బేరీజు వేస్తాం. కొన్ని జిల్లాల్లో ఆదాయం గణనీయంగా పడిపోవటం వెనుక కారణం ఏమిటో విశ్లేషించాలి. జిల్లాల వారీగా మైనింగ్ ఆదాయం పెరగాలి. మైనింగ్ ఎక్కువ ఉన్న చోట వ్యాల్యూ అడిషన్ కు వెళ్లాలి. ప్రతీ నెలా రెవెన్యూ రియలైజేషన్, జీఎస్డీపీపై సమీక్షించుకుంటున్నాం. ఉచిత ఇసుక విధానంలో ప్రజల్లో సంతృప్తి స్థాయి రావాలి. రూ.1000 కోట్ల రెవెన్యూను ప్రభుత్వం కోల్పోయి ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తోంది. ఇలాంటి అంశాల్లో ప్రజలు సంతృప్తి పడేలా ఉండాలి. ఇసుక సరఫరాపై మేం ఎప్పటికప్పుడు సర్వేలు చేపడుతున్నాం. ఉచిత ఇసుక విధానంపై ప్రజల సంతృప్త స్థాయి మరింతగా పెరగాల్సి ఉంది. ప్రభుత్వం పైసా కూడా ఆశించకుండా ప్రజలకు ఉచిత ఇసుక ఇస్తోంది. కేవలం రవాణా ఖర్చులు మాత్రమే వారు భరించాలి. ఇసుక తీసుకెళ్లేందుకు ముందుకు వచ్చిన ప్రజలను అడ్డుకోవద్దు." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**బీపీఎస్-ఎల్ఆర్ఎస్ స్కీమ్ పై కలెక్టర్లు ఫోకస్ పెట్టాలి..** "తిరుపతి ఎర్రచందనం డిపో సీసీ టీవీలను ఏర్పాటు చేసి పర్యవేక్షించండి. ఎర్రచందనం దుంగలను వ్యాల్యూ అడిషన్ చేసి ఉత్పత్తులు తయారు చేయండి. అలాగే ఎర్రచందనం ఉత్పత్తులు, ఇతర అంశాలు తెలియ చేసేలా డిపో వద్ద ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి. మోటారు వాహనాల పన్నులపై కలెక్టర్లు దృష్టి సారించాలి. మున్సిపల్ విభాగం శాటిలైట్ చిత్రాల ఆధారంగా అక్రమ కట్టడాలను గుర్తించేలా ప్రక్రియ చేపట్టండి. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ స్కీమ్ ను పూర్తి చేసేలా కలెక్టర్లు ఫోకస్ చేయాలి. కొత్త లే-అవుట్లల్లో డ్రైన్లకు స్థలం కేటాయించేలా అధికారులు దృష్టి సారించాలి. స్వర్ణ పంచాయత్ పోర్టల్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయండి. గత ప్రభుత్వంలో జరిగిన అతి పెద్ద కుంభకోణం లిక్కర్ స్కాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ శాఖను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. ప్రొక్యూర్ మెంట్ మాన్యుఫాక్చరింగ్, విక్రయం వరకూ అంతా పారదర్శకంగా జరగాలి.

# ప్రభుత్వ సేవలకు రేటింగ్స్

- కలెక్టర్ల నుంచి సెక్రటరీలు రిపోర్టులు కోరవద్దు
- క్షేత్రస్థాయి సమాచారాన్ని ఆర్టీజీఎస్ నుంచి తీసుకోవాలి
- మెరికల్లా ఉన్న యువ ఐఏఎస్‌ల సేవల్ని వాడుకుంటాం
- టెక్నాలజీ వినియోగంపై మంత్రులు, అధికారులు కలెక్టర్లకు శిక్షణ
- నవంబర్ నుంచి అందుబాటులోకి ఆర్టీజీ జిల్లా కేంద్రాలు
- రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- క్వాంటం భవనాల డిజైన్లపై కలెక్టర్ల అభిప్రాయం కోరిన సీఎం





**అమరావతి,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** వివిధ ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు ఇకపై రేటింగ్స్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై సీఎం సమీక్షించారు. పాలనలో టెక్నాలజీ వినియోగంపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."కొన్ని ప్రభుత్వ శాఖల పనితీరు మరింతగా మెరుగు పడాల్సి అవసరం ఉంది. గతంతో పోల్చుకుంటే కొన్ని శాఖల పనితీరు మెరుగు అయినా... రెవెన్యూ లాంటి శాఖల పనితీరు మరింత బాగుపడాల్సి ఉంది. ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతృప్త స్థాయిలో సేవలు అందించటం లేదు. ఈ పరిస్థితుల్లో అన్ని ప్రభుత్వ సేవల్ని రేటింగ్ చేయాలని నిర్ణయించాం. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తాం. సీనియర్ అధికారులు కూడా తమ పని విధానం మార్చుకోవాలి. ఇకపై తమ తమ శాఖలకు సంబంధించిన క్షేత్ర స్థాయి సమాచారం కోసం పదే పదే కలెక్టర్లను నివేదికలు అడిగే పరిస్థితి రాకూడదు. ఆర్టీజీఎస్ నుంచి అవసరమైన మేరకు నివేదికలు తీసుకోవాలి. దానికి అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పని చేయించాలి. ఉన్నతాధికారులు కలెక్టర్లను రిపోర్టులు కోరుతూ ఉండడం వల్ల పనులు ముందుకు కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని... ఇకపై ఇలాంటి వాటికి చెక్ పెట్టాలి. ఆ కాలం ముగిసింది." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఫైళ్లన్ని ఆన్ లైన్ చేయాల్సిందే..** "రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్ లైన్ లో ఉండాల్సిందే. మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తీసుకువస్తాం. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలి. ఆర్టీజీఎస్ ద్వారా అవేర్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీని ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోంది. నవంబరు నెలలోగా డేటా లేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుంది. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి ఏయే జిల్లాలు ఎక్కడెక్కడ తమ పనితీరు మెరుగుపరుచుకోవాలో కూడా రియల్ టైమ్ లో చెప్పేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం. లాస్ట్ మైల్ వరకూ ప్రయోజనాలు అందేలా టెక్నాలజీ వినియోగించాలి. వచ్చే రెండేళ్లలో ఈ ఫలితాలను కూడా అందుకోవచ్చు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు నవంబర్ నాటికి సిద్ధం అవుతాయి. టెక్నాలజీ వినియోగంపై అక్టోబరు నెలలో మంత్రులు, అధికారులు, కలెక్టర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తాం." అని సీఎం వెల్లడించారు.

**టెక్నాలజీ ఎకో సిస్టం తెస్తాం..** "ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కానీ... ఇతర అత్యవసర సమయాల్లో ప్రజలను అలెర్ట్ చేసేలా అలెర్ట్ బ్రాడ్ కాస్ట్ సిస్టం ఏర్పాటు చేయాలి. దీన్ని వివిధ ప్రాంతాల్లో చేపట్టాలి. అలాగే సీసీ టీవీ ఫుటేజీలను అనాలసిస్ చేసే పరిస్థితి తీసుకురావాలి. బ్యాండ్ విడ్త్ లేని సమయం నుంచి అత్యధిక బ్యాండ్ విడ్త్ తో పనిచేసే సమయం వచ్చింది. చురుగ్గా ఉండే యువ అఖిల భారత సర్వీసు అధికారుల సేవల్ని వినియోగించుకుంటాం. ఏపీలో టెక్నాలజీ ఎకో సిస్టం క్రియేట్ చేసేందుకు ఐదుగురు యువ అధికారులను నియమించాం. టెక్నాలజీ రంగంతోపాటు... ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా యువ ఐఏఎస్సులకు బాధ్యత అప్పజెప్పాం. ఇటీవల కాలంలో నేను చాలా మంది ఐఏఎస్సులతో మాట్లాడాను. కొందరు యువ ఐఏఎస్సుల్లో చాలా ఆలోచనలు ఉన్నాయి. చాలా వినూత్నంగా ఆలోచిస్తున్నారు. అలాంటి వాళ్లను పికప్ చేస్తున్నాం." అని చంద్రబాబు చెప్పారు.

**క్వాంటం భవనాల డిజైన్లు..** కలెక్టర్ల కాన్ఫరెన్సులో క్వాంటం వ్యాలీ భవనాల డిజైన్లను ప్రదర్శించారు. ఆ భవనాలపై కలెక్టర్ల అభిప్రాయాలను సీఎం కోరారు. భవిష్యత్తులో 3 వేల క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ల ఏర్పాటుకు వీలుగా కార్యాలయ స్థలం అందుబాటులోకి రానున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. 80 వేలమంది పని చేసేలా క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణం చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

## లండన్‌లో మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఇన్వెస్టర్స్ రోడ్ షో

**విజయవాడ, సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం నాడు లండన్‌లో పారిశ్రామికవేత్తలతో ఉన్నతస్థాయి రోడ్ షో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "పార్టనర్‌షిప్ సమ్మిట్-2025"కు ప్రపంచస్థాయి పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. లండన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్, పాల్ మాల్ కన్వెన్షన్ సెంటర్‌లో భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు ఈ రోడ్ షో ప్రారంభమవుతుంది. ఈ కీలక సమావేశంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, టెక్ మహీంద్రా యూరప్ విభాగం అధ్యక్షుడు హర్షుల్ అస్నానీ, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిక్త్ కిశోర్ వంటి ప్రముఖులు పాల్గొంటారు. వీరితో పాటు గ్లోబల్ ఫండ్స్, తయారీ, సేవా రంగాలకు చెందిన సుమారు 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

# కమర్షియల్ టాక్స్ లో సర్కిల్ వారిగా ప్రగతిని సమీక్షించండి

- రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెంపుపై 15 రోజుల్లో నివేదిక ఇవ్వండి
- ఆదాయ వనరుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** కమర్షియల్ టాక్స్ శాఖలో ఆదాయం పెంచేందుకు సర్కిల్ వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆ శాఖ ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణ సమావేశం సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. వివిధ రకాల వస్తువుల వారీగా సమీక్ష చేయాలని ఆదేశించారు. కమర్షియల్ టాక్స్ విభాగానికి సంబంధించి ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసి ఆదాయం పెంపునకు మార్గాలు అన్వేషించాలి అన్నారు. స్టాంప్స్ మరియు రెవె న్యూ శాఖలో ఆదాయం పెంపునకు గత సంవత్సరం వేసిన కమిటీ, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు పరిస్థితిపై డిప్యూటీ సీఎం సమీక్షించారు. స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖతో ముడిపడి ఉన్న హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, హౌసింగ్ బోర్డు వంటి ఇతర శాఖలను సమన్వయం చేసుకొని ప్రత్యేక సమావేశం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆదాయం పెంచేందుకు అన్ని శాఖలను సమన్వయం చేసుకునే అంశాన్ని చీఫ్ సెక్రటరీ సీరియస్గా తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెంపుదలకు సంబంధించి లోతుగా అధ్యయనం చేసి 15 రోజుల్లో నివేదిక తెప్పించాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావును డిప్యూటీ సీఎం ఆదేశించారు. రవాణా శాఖలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోకపోవడానికి కారణాలు వాటిని అధిగమించేందుకు అలాంటి చర్యలు తీసుకోవాలి, అవసరమైతే ప్రత్యేక పాలసీ రూపొందిస్తామని మంత్రులు తెలిపారు. ఆదాయ వనరుల సమీక్ష సమావేశానికి వచ్చే ముందు అన్ని శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలో ఆదాయం పెంపుదలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఒక స్పష్టమైన నివేదికతో సమావేశానికి హాజరుకావాలని డిప్యూటీ సీఎం సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారి ఇంట్లో నోట్ల కట్టల గుట్ట - బోలెండత బంగారం

## ఏసీబీ రెయిడ్స్‌తో షాక్ !



**హైదరాబాద్,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు భారీ అవినీతి తిమింగలాన్ని పట్టుకున్నారు. విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పని చేస్తున్న అంబేద్కర్ అనే అధికారి ఇంటిపై దాడి చేశారు. రాజ్యాంగ నిర్మాత పేరు పెట్టుకున్న ఆ ఉద్యోగి లంచావతారంగా మారిన అంశంపై ఫిర్యాదులు రావడంతో సోదాలు జరిపారు.మంగళవారం ఉదయం 5 గంటల నుంచి హైదరాబాద్లోని మణికొండ ప్రాంతంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ అంబేద్కర్ నివాసంపై భారీ సోదాలు చేపట్టారు. అక్రమాస్తుల కేసులో ఈ రైడ్స్ నిర్వహించిన ఏసీబీ బృందాలు ఆయన ఇంట్లో మాత్రమే కాకుండా బంధువుల ఇళ్లలో కూడా తనిఖీలు జరిపాయి. ఈ సోదాల్లో రూ.2 కోట్లకు పైగా నగదు, 430 గ్రాముల బంగారం, రూ.2 కోట్ల విలువైన ఆస్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ అధికారులు 18 బృందాలుగా విడిపోయి స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. మణికొండలోని అంబేద్కర్ నివాసంతో పాటు గచ్చిబౌలి ప్రాంతంలో ఆయన బంధువులకు చెందిన 5 అంతస్తుల భవనం, ఇతర ప్రాంతాల్లోనూ తనిఖీలు జరిగాయి. ఆయన ఇంట్లోనే రూ.2 కోట్ల నగదు పట్టుబడినట్లు తెలుస్తోంది. 430 గ్రాముల బంగార ఆభరణాలు, రెండు కార్లు, భవనాలు, ప్లాట్లు సహా భారీగా ఆస్తులు వెలుగులోకి వచ్చాయి. ఈ మొత్తం ఆస్తుల విలువ రూ.2 కోట్లు మించి ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అంబేద్కర్ పై ఆదాయానికి మించిన ఆస్తులు సులో ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆయన భారీగా అక్రమాలు చేసి, లంచాలు స్వీకరించి ఈ ఆస్తులు కూడగట్టుకున్నారని ఫిర్యాదులు పెద్ద ఎత్తున వచ్చాయి. పనులు చేసినా కాంట్రాక్టర్లను లంచాల కోసం వేధించేవారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఓ కాంట్రాక్టర్ ఫిర్యాదు చేయడంతో అన్ని వివరాలు సేకరించి సోదాలు నిర్వహించారు.

# కనివినీ ఎరుగని రీతిలో బతుకమ్మ సంబరాలు

- సంప్రదాయం ఆధునికతల మేళవింపుగా వేడుకలు
- ఎల్ఈడీ తెరలు, విద్యుత్ దీపాలు
- సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకం అయ్యేలా ఏర్పాట్లు
- సకల జనుల సమ్మేళనంతో బతుకమ్మ ఉత్సవాలు
- బతుకమ్మ పండుగ నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** సంప్రదాయం ఆధునికతల మేళవింపుగా, సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకం అయ్యేలా, సకల జనుల సమ్మేళనంతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బేగంపేటలోని టూరిజం ప్లాజాలో బతుకమ్మ పండుగ నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. గ్రామాలతో పాటు హైదరాబాద్‌లోనూ అత్యంత వైభవంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక, చారిత్రక ప్రాంతాలను ముస్తాబు చేయాలని, అక్కడ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు. బతుకమ్మపై ప్రత్యేక గీతాలు, మన సంస్కృతి, సాంప్రదాయలు ఉట్టిపడేలా, ప్రకృతి, పర్యాటకం, పర్యావరణం థీమ్ రూపకల్పన చేయాలని, వీటిని ప్రతీ ఒక్కరూ కాలర్ ట్యూన్స్, సోషల్ మీడియా స్టేటస్ లుగా పెట్టుకోవాలని కోరారు. ఉత్సవాల నిర్వహణ అనంతరం పూలు, ఇతర సామాగ్రిని వృదాగా పారబోయకుండా వాటితో పర్యావరణహిత వస్తువులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ నెల 21 నుంచి 30 వరకు జరగనున్న వేడుకలను.. మరోసారి లోకానికి చాటి చెప్పేందుకు సన్నాహాలు చేయాలన్నారు. విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కోరారు. ఈ నెల 21వ తేదీన వరంగల్‌లోని చారిత్రాత్మక వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవాన్ని దిగ్విజయంగా జరిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొన్ని ఎంపిక చేసిన జంక్షన్లతో పాటు టూరిజం హోటళ్లు, రైల్వే, బస్ స్టేషన్లు, విమానాశ్రయాలు, విశ్వవిద్యాలయాల్లోనూ సాంప్రదాయ బతుకమ్మ ప్రతిమలు నెలకొల్పాలని అన్నారు. విద్యార్థులంతా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనేలా కళాశాల, యూనివర్సిటీ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్లు పండుగ దిగ్విజయంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. సాంస్కృతిక కళాసారధులు సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సమీక్షలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా హిందూ చైతన్య వేదిక సహ సంయోజిక్ గా లింగం లక్ష్మీనరసింహారావు




**పెడన,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా హిందూ చైతన్య వేదిక సహ సంయోజికగా పెడన మండలం కాకర్లమూడి గ్రామానికి చెందిన లింగం లక్ష్మి నరసింహారావు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం నాడు ఆయనకు బాధ్యతలు అప్పగించారు ఈ కార్యక్రమంలో కృష్ణజిల్లా హిందూ చైతన్య వేదిక అధ్యక్షులు నాదెళ్ల కోటేశ్వరావు వీణం జగన్నాథ రావు తోట హరిబాబు బండారు రంగబాబు తోట లక్ష్మీనారాయణ కేశన హనుమంతు గుడేదుర్గారావు కంట ముని మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కృతజ్ఞతలు తెలియజేసిన సామాజిక కార్యకర్త - శివ సత్యనారాయణ



**విస్సన్నపేట,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండపూర్ గ్రామ సచివాలయ పరిధిలో డిజిటల్ అసిస్టెంట్ కొరత వలన ప్రజల ఇబ్బంది పడుతున్నారని సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ ఎంపీడీవో చిన్న రాట్నాలు కు వినతిపత్రం ఇచ్చారు. ఆయన యుద్ధ ప్రాతిపదికన ఇన్చార్జి డిజిటల్ అసిస్టెంట్ ను నియమించేందుకు ఆదేశాలు జారీ చేయడంతో సామాజిక కార్యకర్త సత్యనారాయణ తమ గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# చంద్రగూడెం మసీదు సెంటర్ లో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

- కొద్దిపాటి వర్షానికే రహదారిపై నిలబడుతున్న వర్షపు నీరు
- సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన చంద్రగూడెం గ్రామస్తులు



**మైలవరం,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** చంద్రగూడెం మసీదు సెంటర్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, కొద్దిపాటి వర్షానికే రహదారిపై వర్షపు నీరు నిలబడి పారిశుధ్య సమస్య తలెత్తుతోందని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు.మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చంద్రగూడెం గ్రామస్తులు రహదారిపై నిలిచిన వర్షపు నీటిలో నిలబడి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు లు మాట్లాడుతూ నిత్యం ఈ రహదారిపై వాహనాలు, పాదచారు లు రాకపోకలు సాగిస్తూ ఉంటారని మోకాళ్ళ లోతు నీళ్లు నిలబడి ఉండటంతో వీరంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రహదారి కి రెండువైపులా డ్రైనేజీ లేకపోవడంతో రోజుల తరబడి వర్షపు నీరు రహదారి పైనే నిల్వఉంటు న్నాయని, దీంతో మురుగుగా ఏర్పడి దుర్వాసన వస్తుందని, ఈ నీటిపై దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రద్దీగా ఉండే ఈ రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో గ్రామస్తులు సూరిబాబు, సదాశివరావు, బోల గాని రాజా, మంద నాగేశ్వరరావు,సంగు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




ఈనెల 14వ తేదీన గుంటూరు లోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగిన ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ అండ్ అవార్డు లో ఆన్ ఇండియా ఐకాన్ టీచర్స్ అవార్డు 2025 ఆకివీడుకి చెందిన ఆర్య వైశ్య ఉపాధ్యాయుడు మూడు గురుస్వామికి ఈ అవార్డు లభించింది. ఈ అరుదైన అవార్డు వచ్చిన సందర్భంగా కలిదిండి మానవతా అధ్యక్షులు నూకల శ్యామల రావు గుప్తా, నూకల వెంకట నాగేంద్ర గుప్తా మిత్రుల బృందం అభినందనలు తెలియజేసారు.

–గుడివాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :

# కట్లపల్లి సొసైటీ లో పాల రైతులకు బోనస్ పంపిణీ



**పెడన,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** కట్లపల్లి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాము నందు 2024-25 సంవత్సరమునకు గాను సొసైటీ బోనస్ 47 మంది రైతులకు లీటరు ఒకటికి రూపాయి మూడు పైసలు (1.03) చొప్పున 81,132 రూపాయలు పంచటం జరిగినది సంవత్సర కాలంలో అత్యధికంగా పాలు పోసిన వారికి ప్రథమ బహుమతిగా ముక్కు వెంకయ్య సంవత్సరంలో 13,269 లీటర్ల సప్లై చేసి ఉన్నందున మొదటి బహుమతిగా మిక్సీ మరియు నగదు పైకము ఇవ్వటమైనది ద్వితీయ బహుమతి ముక్కు హనుమంతరావుకి ఇవ్వటమైనది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అర్జా వెంకట్ నగేష్ పెడన జడ్పిటిసి మరియు జిల్లా పాలకవర్గ సభ్యులు చేత పంపిణీ చేయడం జరిగినది అర్జా వెంకట నగేష్ మాట్లాడుతూ మిల్క్ యూనియన్ చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు వచ్చిన తర్వాత కృష్ణా మిల్క్ యూనియన్ దిన దినాభివృద్ధి చెందుతూ అభివృద్ధి పదములో నడుస్తున్నది అని కొనియాడటం జరిగినది మరియు చైర్మన్ ప్రవేశపెట్టినటువంటి కొత్తగా పెయ్య దూ డల సెమెన్ సబ్సిడీపై 50 రూపాయలకు ఇవ్వడం గురించి కూడా తెలియజేపరచడమైనది పాడి గేదెలను మేపు కొనే రైతులు ఎక్కువగా పచ్చ గడ్డి మీదనే ఆధార పడవలెను పచ్చగడ్డిని వాడుకొనుట చేత ఖర్చు కూడా తగ్గించుకోగలరు దానిలో భాగముగా సూపర్ నేపియర్ రకము హెడ్జి లసిర్ గురించి కూడా చెప్పటం జరిగినది కృష్ణ మిల్క్ యూనియన్ పాడి రైతులకు అందించే కళ్యాణమస్తు,క్షీరభంధు ప్రతిభా ఆక్సిడెంట్ కేర్ ట్రస్ట్ పథకాల గురించి మరియు పాడి పశువులకు అందించే పశు భీమాడీ వార్మింగ్ పశు దాణా కాల్షియం మినరల్ మిక్సర్ వాడటం వలన కలిగే ప్రయోజనాలను పాడి రైతులకు తెలియజేశారు. యూనియన్ వారు అందించే సెమెన్ ద్వారా పుట్టిన దూడలు భవిష్యత్ లో ఎక్కువ పాల చార గలిగిన పశువులు గా రైతులకి అధిక లాభాలు ఆర్జించగలవని తెలిపారు. ఈ కార్యక్రమం లో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు అర్జా వెంకట్ నగేష్ గుడ్లవల్లేరు పాల శీతల కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్ సంఘ అధ్యక్షులు మాడెం శ్రీనివాసరావు మాజీ అధ్యక్షుడు వీరంకి శ్రీనివాసరావు సూపర్ వైజర్ పెయ్యేటి బసవరాజ కుమార్ సంఘ పాలక వర్గ సభ్యులు పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య సంస్థతో మలబార్ గ్రూపు ఒప్పందం

**కాకినాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** మలబార్ గ్రూపు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేయాలని నిర్ణయించింది.ఈమేరకు మలబార్ గ్రూపు చైర్మన్ ఎం.పి. అహ్మద్ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్ ఆఫ్రిన్, కోయికోడ్లోని మలబార్ ప్రధాన కార్యాలయంలో ఒప్పందం సంతకం చేశారు.మలబార్ గ్రూపు ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆషర్ ఓ,ప్రపంచ ఆరోగ్య సంస్థ నేషనల్ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ బి.ముహమ్మద్ అషీల్, మలబార్ గ్రూపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషాద్ ఎ.కె. హాజరయ్యారు. సామాజిక బాధ్యత పట్ల తన నిరంతర నిబద్ధతలో భాగంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా సహకారంతో నర్చరింగ్ బిగినింగ్స్ అనే కొత్త సి.ఎస్.ఆర్ కార్యక్రమం ప్రారంభించినట్లు మలబార్ గ్రూపు ప్రకటించింది. పట్టణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాల తల్లులు, పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు, వారి శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి, పిల్లల మానసిక,మేధో వికాసానికి మద్దతు ఇవ్వడానికి ఈ ప్రాజెక్టుగా రూపొందించబడింది. చిన్న పిల్లల శారీరక, మానసిక, మేధో వికాసానికి, తల్లి గర్భాధార తల్లి గర్భధారణ నుండి నుండి పిల్లలు పుట్టి పెరిగే మొదటి 1,000 రోజులు కీలకమని ప్రపంచ అధ్యయనాలు చెబుతున్నాయి.అందుకే పిల్లల వికాసానికి, తల్లులకు ,పిల్లలకు ఉచిత పోషకాహారాన్ని అందిస్తుంది, అలాగే శారీరక,మానసిక ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే వైద్య సేవలను అందిస్తుంది. ముందుగా దీనిని ఢిల్లీలోని పట్టణ ప్రాంతంలో అమలు చేస్తారు, ఆ తరువాత ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు కూడా ఉన్నాయి.ఈ ప్రాజెక్టు ఒప్పందంపై సంతకాలు పూర్తి చేసిన సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ, "నర్చరింగ్ బిగినింగ్స్ మాకు చాలా ముఖ్యమైన ప్రాజెక్టు, ఎందుకంటే ఇది మా 'హంగర్ ఫ్రీ వరల్డ్' చొరవ ప్రభావాన్ని మరింత విస్తరిస్తుంది. స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి, పిల్లలు జన్మించి ఎదుగుతున్న సమయంలో వారికి సరైన పోషకాహారాన్ని అందించినప్పుడు మాత్రమే పిల్లలు మానసికంగా, శారీరకంగా పూర్తి సామర్థ్యంతో ఎదగగలరు. విచారకరమైన విషయం ఏమిటంటే, మన సమాజంలో చాలామంది ఈ




పోషకారాన్ని పొందలేకపోతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థతో సహకరించడం ద్వారా, మలబార్ గ్రూప్ ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందించడంలో తన బాధ్యతను గుర్తిస్తోంది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అందించిన మద్దతు, వారి సహకారానికి చాలా కృతజ్ఞులం అన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్. ఆఫ్రిన్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాన్ని రూపొందించడంలో కీలకమైన ప్రాజెక్టును ప్రారంభించినందుకు మలబార్ గ్రూపును వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అభినందిస్తుంది. పోషకాహారం అందించడం,తల్లి,బిడ్డల సంరక్షణ అనేది వారి ప్రాథమిక హక్కులు, సమాజం బాధ్యత. ప్రభావవంతమైన అనేక సామాజిక సేవా కార్యక్రమాలను మలబార్ గ్రూపు అమలు చేస్తోంది. నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ కూడా గొప్ప విజయాన్ని సాధిస్తుందని మేము విశ్వసిస్తున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ పి.ముహమ్మద్ అషీల్ మాట్లాడుతూ, "నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్టు సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లల అభివృద్ధిని గణనీయంగా మెరుగుపరిచే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ చొరవ విజయవంతంగా అమలు అయ్యేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ మలబార్ గ్రూపుకు అన్ని విధాలుగా సహకారం మద్దతును అందిస్తుందని అన్నారు.

# ప్రభుత్వ ఆస్తులకు పునర్జీవం పోస్తున్న డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు



**విస్సన్నపేట,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ప్రభుత్వ ఆస్తులకు తమ వితరణతో డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు పునర్ జీవం కల్పిస్తున్న విషయం సర్వత్రా తెలిసిందే. మండల ప్రజా పరిషత్ కార్యాల ప్రాంగణం చెట్లు కొమ్మలు తొలగింపు చిప్స్ తో ప్రాంగణం నవ్యాంగ సుందరంగా తీర్చిదిద్దటం తో పాటు మండల రెవెన్యూ కార్యాలయం పైభాగం లీక్ కారణంగా వర్షం కురవడంతో సంపూర్ణంగా రేకులు వేయించేందుకు ఆయన పూనుకున్నారు. పలు విద్యాసంస్థలు దేవాలయాల అభివృద్ధి తో పాటు జిల్లా పరిషత్ హై స్కూల్ నభూతో నభవిష్యతి అన్న చందంగా నాటి పూర్వ విద్యార్థులు నేడు అబ్బురపడే విధంగా ఇంటీరియర్ మార్పులతో అత్యాధునిక సౌకర్యాలతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ విద్యార్థులు ఇష్టంగా చదువుకునే విధంగా ఇంటి వద్ద కన్న ఎక్కువ సమయం పాఠశాలలో ఇష్టంగా ఉండి చదువుకునే విధంగా పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో లయన్ జగ్గవరపు రంగారెడ్డి సంయుక్త సారాజ్యంలో విస్సన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ గతంలో లోతుగా ఉన్న గదులను గ్రావెల్ తో నింపి గ్రానైట్ రాళ్లు పరచడం జరిగింది. మరోవైపు ఆట స్థలంలో గతంలో ఉన్న బురద మట్టిని తొలగించి ఆటలకు అనువైన మట్టితో నింపేందుకు శ్రీకారం చుట్టారు. వైభవ జ్యుయలరీ అధినేత తిరువూరు ఎఎంసి వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు( రెండు లక్షల రూపాయలు ) సహకార సంఘ విస్సన్నపేట అధ్యక్షుడు కంభంపాటి బద్రీనాథ్ రెండు లక్షల రూపాయలు, జనసేన నాయకులు నందమూరి తిరుమలరావు రెండు లక్షల 50 వేల రూపాయలు, కాట్రగడ్డ రవిచంద్ర రెండు లక్షల రూపాయలు, ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు 3 లక్షల రూపాయలు చలసాని వెంకటేశ్వరరావు పటిష్టమైన మన్నికైన డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నారు. 1949 వ సంవత్సరంలో కాసు బంగారం 600 రూపాయలు ఉండేదని ఈనాడు 81 వేల రూపాయలకు పెరిగిందని అంటే 135 రెట్లు పెరిగిందని చెప్పాలి. అదేవిధంగా విస్సన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు దేశ విదేశాలలో అత్యున్నత స్థాయికి తరతరాలుగా ఎదిగిన వారు ఉన్నారు. హైస్కూలు ఘన కీర్తిని చరిత్ర పుటలలో లెక్కించిన వాళ్లు కూడా ఉన్నారనే చెప్పుకోవాలి. ప్రస్తుత హెచ్ఎం రంగా శోభారాణి హై స్కూల్ పూర్వ విద్యార్థి కావటం కోసమెరుపుగా చెప్పుకోవచ్చు.గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యా వైద్య రంగాలలో అభివృద్ధి కొంత జరిగిన ప్రస్తుత ప్రభుత్వంలో డాక్టర్ ఎన్ టీ వెంకటేశ్వరరావు సారాధ్యంలో ప్రభుత్వ సంస్థలకు స్వచ్ఛందంగా తిరిగి ఊపిరి పోస్తున్నారని సర్వత్ర అనుకుంటున్నారు . మండల రెవెన్యూ కార్యాలయం స్లాబు పరిశీలనలో డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వర్ రావు తో పాటు మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఆర్ ఐ సుజాత పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఓజోన్ తోనే జీవరాశి మనుగడ



**కాకినాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఎన్.ఎస్.ఎస్ యూనిట్, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడలోని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం, ఏకపాత్రాభినయం,క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పి.జి. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎ.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ భూమి పై జీవరాశి మనుగడకు ఓజోన్ ఒక కారకమని తెలిపారు.1994లో ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 26వ తేదీని ప్రపంచ ఓజోన్ దినోత్సవంను నిర్వహిస్తుందని తెలిపారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ,కాకినాడ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓజోన్ పొరను కాపాడటం అంటే భూమిని, మన ప్రాణాలను కాపాడినట్లే అని,చిన్న చిన్న చర్యలతోనే పెద్ద మార్పులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. పర్యావరణ సంరక్షణలో ప్రతి విద్యార్థి చైతన్యవంతులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ భవిష్యత్తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ఇప్పటి నుంచే పర్యావరణ రక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు విజ్ఞానంతో పాటు పర్యావరణ పట్ల బాధ్యతను, ఆచరణాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త శ్రీ కేసరి శ్రీనివాసరావు,అసిస్టెంట్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్ అధికారి పి.సురేఖదేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి,పిల్లి గోవిందరాజులు, కె.పి.ఎల్.లత తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల విక్రయాలను ఉక్కు పాదంతో అణిచివేస్తాం : యార్లగడ్డ



**గన్నవరం,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గంజాయి, నల్లమందు, కొకైన్ వంటి మత్తు పదార్థాల విక్రయాలను ఉక్కు పాదం అణచి వేసి యువత బంగారు భవిష్యత్తును కాపాడతామని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని ఇండ్లాస్ శాంతి వనం రిహాబిలేషన్ కేంద్రాన్ని మంగళవారం ఉదయం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ గత ఐదేళ్లు రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగం విచ్చలవిడిగా పెరగటంతో దానికి బానిసలైన యువత తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాను సమర్థవంతంగా అడ్డుకున్నామన్నారు. ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరించినా దొంగచాటు గా అడపా దడపా విక్రయాలు కొనసాగుతున్నాయని వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని నున్న గ్రామంలో డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి 11 సంవత్సరాల క్రితం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇప్పటివరకు డ్రగ్స్ కి బానిసలుగా మారిన వాళ్ళు, మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఐదువేల మంది చికిత్స చేసి వారిని సాధారణ మనుషులు గా మార్చి జనజీవనస్రవంతిలోకి తీసుకు రావటం అభినందనీయమన్నారు. ఈ శాంతి వనానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారని ఆర్టీసీ చైర్మన్, అధికారులతో మాట్లాడి సత్వరమే బస్సు ఏర్పాటు చేస్తామని యార్లగడ్డ హామీ ఇచ్చారు. రాజకీయాల్లో చేరిన నాటి నుండి బిజెపి లోనే ఉంటూ 1983 లో ఎన్టీఆర్ కి ద్రోహం జరిగిన సమయంలో ఎన్టీఆర్ అండగా నిలిచిన వ్యక్తి ఇంద్రసేనారెడ్డి అని గుర్తు చేశారు. ఆ సమయంలో ఆయన తన ఎమ్మెల్యే పదవిని త్యజించి రోడ్డెక్కి పోరాడారని, అటువంటి కమిట్మెంట్ ఉన్న నాయకులను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఆనాడు ధర్మ పరిరక్షణకు కృషి చేసిన ఇంద్రసేనారెడ్డి నేడు గవర్నర్గా త్రిపుర ప్రజలకు అమూల్యమైన సేవలు అందిస్తున్నారని కితాబిచ్చారు. ఇంద్రసేనారెడ్డి తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని యార్లగడ్డ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోడల్ల చిన్న రామారావు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భధారణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి

- వసవ్య నర్సింగ్ హెూమ్ లో 1336న ఆరోగ్య సదస్సు వివరాలు




**విజయవాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** "రుమటాయిడ్ ఆర్థరైటిస్, లూపస్, థైరాయిడ్, మల్టిపుల్ స్కిరోసిస్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్న మహిళల్లో గర్భధారణ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సరైన అవగాహన అవసరం" అని ప్రముఖ రుమటాలజిస్ట్ డా.ఎయోగిత చెన్నుపాటి పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెూమ్లో డా?సమరం అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని "గర్భధారణ,ఆటో ఇమ్యూన్ పరిస్థితులు- అపోహలు, నిజాలు, సంరక్షణ" అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ఆటో ఇమ్యూన్ పరిస్థితులు ఉన్న మహిళల గర్భధారణ విషయంలో అనేక అపోహలు, భయాలు ఉన్నాయన్నారు. ఈ వ్యాధులు ఉన్నవాళ్ళు గర్భం ధరించలేరని, ఒకవేళ గర్భం దాలిస్తే పుట్టబోయే సంతానానికి కూడా ఆ వ్యాధులు సంక్రమిస్తాయని, ఆ వ్యాధులకి వాడే మందులు వల్ల బిడ్డకు హాని కలుగుతుందని, గర్భధారణ సమయంలో ఈ వ్యాధులకి చికిత్స ఆపేయాలని అపోహ పడుతుంటారన్నారు. కానీ వాస్తవానికి సరైన వైద్యుల పర్యవేక్షణలో ఆటో ఇమ్యూన్ సమస్యలు కలిగిన మహిళలు కూడా గర్భం దాల్చవచ్చున్నారు. జెనిటిక్ గా వచ్చే వ్యాధులు తప్ప ఇతర వ్యాధులు బిడ్డకు కలగవన్నారు. ఈ సమస్యలకు వాడే మందులు అన్నీ బిడ్డకు సరక్షితమేనని, కొన్ని మాత్రం మార్పు చేసుకుంటే సరిపోతుందన్నారు. గర్భధారణ సమయంలో వ్యాధి నియంత్రణలో ఉండటం తల్లీబిడ్డకీ సురక్షితమని అన్నారు. ఆటో ఇమ్యూన్ డిసీజెస్ పరిస్థితి ఉన్న మహిళ గర్భం ప్లాన్ చేసుకునే ముందు రుమటాలజిస్ట్, గైనకాలజిస్ట సలహా అత్యవసరం అన్నారు. డాక్టరు పర్యవేక్షణలో చికిత్సతో పాటు ఆహారం, విశ్రాంతి, మానసిక ప్రశాంతతపై దృష్టి పెట్టడం ఎంతో అవసరం అన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత కూడా. తల్లికి వైద్య పద్యవేక్షణ తప్పనిసరి అన్నారు. సభికులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె సందేహ నివృత్తి చేసారు.

# దళిత జాతికే మణి మకుటం మన రాంబాబు



**విస్సన్నపేట,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం ముతరాసిపాలెం గ్రామానికి చెందిన తానంకి రాంబాబు వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చెందటంతో ఆయన అభిమానులు భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ దళిత జాతికే మణిమకుటం మన రాంబాబు అని కొనియాడారు. దళిత యువత ప్రతి ఒక్కరూ విద్యా వైద్య వైజ్ఞానిక సాంకేతిక రంగాలలో అత్యున్నత స్థాయికి ఎదగాలంటే వారధి ఎడ్యుకేషన్ మాత్రమేనని విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు ఆటల యందు కూడా ఆసక్తి చూపాలని వారిలో ఉన్న సృజాత్మక శక్తి వెలికి తీసేందుకు ఆటల పోటీలు ఏర్పాటు చేయటం భారీ స్థాయిలో బహుమతులను అందించటం లక్ష్యంగా ముందుకు వెళ్ళటమే గాక గుడిలకు బడులకు విరాళాలు ఇవ్వటం ఆయనలో ఉన్న మానవీయ కోణానికి దర్పణం అని వారు చెప్పారు. తొలుత వైసిపి పార్టీ తరఫున ఒక కేకు కట్ చేయగా చేయగా గ్రామ కమిటీ పేరున వేరే ఒక కేక ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, జిల్లా నాయకులు పల్లెపా%శీ% లక్ష్మయ్య, కాసర్ల చెన్నారెడ్డి జిల్లా యూత్ నాయకులు చింతల ప్రసాదరెడ్డి, వైసీపీ నాయకులు చింతల భాస్కర రెడ్డి,కలిషా తదితరులు పాల్గొని విడివిడిగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .

# ముచ్చర్ల పిఎసిఎస్ చైర్మన్ గా మోటేపల్లి సురేష్ ప్రమాణ స్వీకారం

-భారీగా హాజరైన జనసైనికులు



**పెడన,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని ముచ్చర్ల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పిఎ సిఎస్ )త్రిసభ్య కమిటీ చైర్మన్ గా జనసేన నాయకుడు మోటేపల్లి సురేష్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేసారు. సురేష్ తో పాటుగా మరో ఇద్దరు సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అలాగే పాలకవర్గాన్ని పూలమాలలతో అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఒడిదుడుకులతో నడుస్తున్న సంఘాన్ని గాడిన పెట్టేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిఅర్జా వెంకట నగేష్ జనసేన కేంద్ర కమిటీ కో కన్వీనర్ వికృతి శ్రీను మండల జనసేన అధ్యక్షుడు ఊస వెంకయ్య నియోజకవర్గ జనసేన నాయకుడు నల్లమోతు రఘురామ్ ఇతర జనసేన నాయకులు ఎర్రంశెట్టి దేవేంద్ర ప్రసాద్ పుల్లేటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. రేపు అనగా 17 తేదీ బుధవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 02:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ ఇ. రామమూర్తి (ఎఫ్ ఎ సి ) ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, సొసైటీ పేట, గాంధీ బొమ్మ సెంటర్,గౌడ్ పేట, గవర్నమెంట్ హాస్పటల్ ఏరియా, వీనస్ బజార్, శాంతి థియేటర్ ఏరియా, పాత టిడిపి ఆఫీస్ ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు

# ఎడిటోరియల్

## నేపాల్‌లో మరో రాజకీయ సంక్షోభం జరుగుబోతోందా?

ఒకప్పుడు నేపాల్ రాజకీయాలను కుదిపేసిన యువతరం ఉద్యమం, ఇప్పుడు కనుమరుగవుతున్నట్లు కనిపిస్తోంది. "జెన్-జడ్" రాజకీయ విప్లవానికి రూపకల్పిగా గుర్తింపు పొందిన సుదాన్ గురుంగ్.. ప్రస్తుతం రాజకీయంగా ఒంటరిగా మారారు. లక్షలాది మంది యువతను ఏకం చేసి, కేపీ ఒలి ప్రభుత్వాన్ని కూలదోసి, సుశీలా కార్కీని ప్రధాని పీఠంపై కూర్చోబెట్టిన గురుంగ్, ఇప్పుడు తన సొంత మద్దతుదారులనే కోల్పోయినట్లు కనిపిస్తున్నారు. ఇటీవల ఆయన పిలుపునిచ్చిన ర్యాలీకి కేవలం నలుగురు మాత్రమే హాజరు కావడం, ఆయన ప్రజాదరణ ఎంతగా తగ్గిపోయిందో సూచిస్తుంది.ప్రభుత్వ ఏర్పాటు తర్వాత, గురుంగ్ ప్రభావాన్ని పాలకపక్షం పట్టించుకోవడం లేదు. ఇది ఆయనను మరింత నిరుత్సాహానికి గురిచేసింది. అలాగే యువత ఆందోళనల నుంచి వాగ్దానాల దశలోకి వచ్చిన తరువాత, ప్రభుత్వ విధానాలు లేదా నిర్ణయాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం కూడా ఒక కారణం కావచ్చు.సుదాన్ గురుంగ్ ప్రస్తుతం మూడు కీలక అంశాలను ఉపయోగించుకుని మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది.పరిహారం వివాదం: రాజకీయ ఆందోళనల్లో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం కేవలం ?10 లక్షల పరిహారం మాత్రమే ప్రకటించింది. అయితే గురుంగ్ ?50 లక్షలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వం ప్రజా వ్యతిరేకి అని నిరూపించడానికి ఆయన ఒక సాధనంగా వాడుకోవచ్చు."ద్రోహం" కథనం: హోం మినిస్టర్ ఓం ప్రకాశ్ ఆర్యాల్, కేబినెట్ పదవి కోసం ఉద్యమ ఆదర్శాలను వదిలేశారని గురుంగ్ ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలు, అధికార పార్టీపై నమ్మకాన్ని దెబ్బతీసి, వారిని విశ్వసించదగినవారు కాకుండా చూపించేందుకు ఆయనకు ఉపయోగపడవచ్చు.కార్కీ నిర్లక్ష్యం: ప్రధాని సుశీలా కార్కీ, గురుంగ్‌ను కలవడానికి నిరాకరించడం ద్వారా తనను అధికారంలోకి తెచ్చిన యువతనే నిర్లక్ష్యం చేశారని గురుంగ్ ఆరోపిస్తున్నారు. ఈ అంశాన్ని, ప్రభుత్వం యువతకు దూరంగా ఉందని చూపించడానికి ఆయన ఒక ఆయుధంగా మలచుకునే అవకాశముంది.ప్రస్తుతానికి, నేపాల్‌లో మరో ఉద్యమం జరిగే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. సుదాన్ గురుంగ్ తన మద్దతుదారులను తిరిగి కూడగట్టగలిగితే, ముఖ్యంగా సోషల్ మీడియా శక్తిని మరోసారి సమర్థవంతంగా వినియోగించుకుంటే, రాజకీయ సమీకరణాలు మళ్లీ మారవచ్చు. అయితే కేవలం ఆన్‌లైన్ ఉద్యమంగానే ఆయన ప్రభావం పరిమితం అవుతుందా, లేక నిజంగా ప్రజలను రోడ్లపైకి తీసుకురాగలుగుతారా అన్నది రాబోయే రోజుల్లో తేలుతుంది. నేపాల్‌లో రాజకీయ అస్థిరతకు చరిత్ర ఉంది, కాబట్టి గురుంగ్ వంటి నాయకుల ప్రభావం ఎంతకాలం నిశ్శబ్దంగా ఉంటుందో చెప్పడం కష్టం. అయితే, ఆయన ఇప్పుడున్న స్థితిలో మళ్లీ ఒక భారీ ఉద్యమాన్ని నిర్మించడం అనేది ఒక కఠినమైన సవాలు.

## విజయవాడ ఉత్సవ్ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్, ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు**

**శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మ బహుకరించిన ఎంపీ కేశినేని శివనాథ్**





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా విజయవాడ ఉత్సవ్ సమావేశంలో జరిగాయి. సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ఫార్చ్యూన్ మురళి హోటల్లో మంగళవారం విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు మంత్రులు పార్థసారిధి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని శివనాథ్, ఉమ్మడి కష్ణాజిల్లా ప్రజా ప్రతినిధులు, టిడిపి రాష్ట్ర నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన సత్యకుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ను శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మ ఎంపీ కేశినేని శివనాథ్ బహుకరించారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ కు పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య స్వచ్చాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ , ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ , తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత వెంకట కృష్ణ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, కామినేని శ్రీనివాస్, బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, వెస్ట్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు బొండా సిద్దార్థ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎమెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎన్.టి.ఆర్. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కె.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, రాష్ట్ర నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణ, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతిన బాల కోటయ్య, రాష్ట్ర నగరాల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, శాలివాహన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, ఎపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయ భాను, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ఎమ్.ఎస్.బేగ్, బొప్పన భవకుమార్, మున్నేని ప్రసాద్ లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, నగర ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## దసరా ఉత్సవాల ఏర్పాట్లు పై ఈ ఓ రేయింబవళ్లు నిర్విరామంగా పర్యవేక్షణ







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయం ఈ.వో. సీనానాయక్ నిరంతర పర్యవేక్షణలో నిర్విరామంగా నిన్న ఉదయం తెల్లవారుజామున 3 గంటలకు, రాత్రి 9 గంటల వరకు ఈరోజు ఉదయం 8 గంటల నుండి ప్రారంభమై రాత్రి వరకు తనిఖీలు నిర్వహించారు.ఈ.వో. శీనా నాయక్ ప్రతిరోజూ ఉదయం నుండి రాత్రి వరకు ఆలయంలో వివిధ విభాగాలపై, ముఖ్యంగా ఇంజినీరింగ్ విభాగంపై దృష్టి సారించి విస్తృత తనిఖీలు చేస్తున్నారు.

**దత్తత దేవాలయ సిబ్బంది వసతి** దత్తత దేవాలయ సిబ్బంది వసతి ఏర్పాట్ల కోసం సీతానగరం ఆంజనేయస్వామి ఆలయాన్ని పరిశీలించారు.మీడియా పాయింట్, పోడియం: మీడియా పాయింట్ మరియు పోడియం ఏర్పాట్లపై తనిఖీ నిర్వహించారు. కొండపై, రిసెప్షన్ సమీపంలో కొత్తగా పునరుద్ధరించిన మరుగుదొడ్లను పరిశీలించారు. టికెట్ల స్కానింగ్ టికెట్ల స్కానింగ్ పాయింట్‌ను పరిశీలించి, అక్కడ ఏర్పాట్లను సమీక్షించారు. ఘాట్ రోడ్డును మొత్తం పరిశీలించారు. చెప్పుల స్టాండ్ వద్ద ర్యాక్‌ల ఏర్పాటును పరిశీలించారు. ఘాట్ రోడ్డు వద్ద భక్తుల క్యూలైన్లను పరిశీలించారు. ఘాట్ రోడ్ల వద్ద పరిశుభ్రత, పారిశుధ్య ఏర్పాట్లను తనిఖీ చేశారు.వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాల ఏర్పాట్లను సమీక్షించారు.

## ముస్లింలకు ఊరటనిచ్చిన నేటి"సుప్రీం తీర్పు" వైసిపి కృషే !

**షేక్ గౌస్ మొహిద్దీన్ వైసిపి రాష్ట్ర మైనారిటీ నాయకులు జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మెన్**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత కొంత కాలంగా కేంద్ర ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ చట్టం విషయంలో తమకు జరుగుతున్న అన్యాయంపై ఆందోళన చెందుతూ దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తున్న ముస్లిం మైనారిటీ సోదరులకు మద్దతుగా వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి తన పార్టీ ఎంపీ లతో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పార్లమెంటులో ఓటేయించడమే కాకుండా,భారత అత్యున్నత కోర్టు అయిన సుప్రీం కోర్టులో పిల్ దాఖలు చేసి మైనారిటీల పక్షాన చేసిన పోరాట ఫలితంగానే నేడు సుప్రీంకోర్టు ముస్లిం సోదరులకు ఊరటనిస్తూ సవరణ చట్టం లోని కీలకమైన అయిదు సవరణలపై స్టే ఇచ్చిందని వైసిపి రాష్ట్ర మైనారిటీ నాయకులు, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ హర్షం వ్యక్తం చేశారు.ఈ తీర్పును స్వాగతిస్తున్నామని, అదే సందర్భంలో మైనారిటీల పక్షాన మీకు నేనున్నానంటూ పార్లమెంటు నుండి సుప్రీం కోర్టు వరకూ అండగా నిలబడిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని గౌస్ మొహిద్దీన్ అన్నారు. సుప్రీం తీర్పు ముస్లిం మైనారిటీలకు అనుకూలంగా వచ్చిన నేపథ్యంలో టిడిపి నాయకులు మంత్రి ఫరూక్,వక్ఫ్ బోర్డు చైర్మెన్ అజీజ్ లు మాట్లాడుతూ టిడిపి కృషిఉన్నదంటూ..చంద్రబాబు దూరదృష్టి అంటూ సిగ్గులేకుండా,సొల్లు కబుర్లు చెబుతున్నారని,వక్ఫ్ సవరణ చట్టానికి మద్దతుగా పార్లమెంటులో ఓటేసిన టీడీపీ వారికి ముస్లిం మైనారిటీల బాగు పట్టలేదని, వారికి మైనార్టీలను గురించి మాట్లాడే అర్హత లేదని ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ ఘాటుగా విమర్శించారు.పదవులున్నా లేకున్నా ముస్లిం మైనారిటీల మేలు కోసం నిర్ణయాలు తీసుకుని మద్దతుగా నిలబడిన నాయకుడు వైయస్ జగన్మోహనరెడ్డి ఒక్కరేనని ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ కొనియాడారు.సుప్రీం కోర్టు తీర్పు ముస్లిం మైనారిటీలకు అనుకూలంగా వచ్చిన నేపథ్యంలో దీన్ని స్వాగతిస్తూ,మరొక్కసారి రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలందరి తరుపున వైసిపి అధినేత వైయస్ జగన్మోహనరెడ్డి కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ అన్నారు.

## వ్యసనం నుండి పునరావాసంకి అడుగులేసిన వ్యక్తులపై కరుణ చూపాలి

- ఇండ్లాస్ శాంతివన్‌లో మానసిక ఆరోగ్యం
- వ్యసనంపై అవగాహన పెంచడం కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాదకద్రవ్యాలు, మద్యపాన వ్యసనానికి చికిత్స పొందిన తర్వాత పునరావాసం పొందిన వ్యక్తులు వారి కుటుంబాలకు తిరిగి వచ్చినప్పుడు వారి పట్ల కరుణ, సహనంతో వ్యవహరించాలని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డి సమాజానికి విజ్ఞప్తి చేశారు. వారు "పిల్లల మాదిరిగానేష ఉంటారని, సమాజంలో సజావుగా తిరిగి కలిసిపోవడానికి వారికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కి చెప్పారు. విజయవాడ రూరల్ మండలం నున్నలోని ఇండ్లాస్ శాంతివన్‌ను ఏర్పాటు చేసి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శాంతివన్‌ను త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి మంగళవారం సందర్శించారు. తొలిసారిగా నున్న వచ్చిన ఆయనకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, డైరెక్టర్లు డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డి, డాక్టర్ ఇండ్ల విశాల్ రెడ్డి, నున్న పిఎసిఎస్ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, భూముల బాలశేఖర్ రెడ్డి, పోలారెడ్డి సాంబి రెడ్డి తదితర నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ ప్రస్తుతం కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులతో సంభాషించారు, వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు, తరువాత మానసిక ఆరోగ్యం - వ్యసనంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.అవగాహన సదస్సులో త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ, మానసికంగా బాధపడుతున్న, వ్యసనానికి గురైన రోగులకు పునరావాసం కల్పించడంలో డాక్టర్ రామసుబ్బారెడ్డి, డాక్టర్ విశాల్ రెడ్డి చేసిన అంకితభావ సేవలను ప్రశంసించారు. మానసిక రుగ్మతలు తరచుగా జీవసంబంధమైన కారకాల వల్లనే కాకుండా నిరుద్యోగం, ఒత్తిడి, పనులపై దృష్టి లేకపోవడం వల్ల కూడా సంభవిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ అర్థవంతమైన పనిలో పాల్గొనాలని, చికిత్స అనంతరం కోలుకున్న రోగులు వ్యసనాన్ని ఎదుర్కొంటున్న ఇతరులకు సలహా ఇవ్వడానికి కూడా ముందుకు రావాలని ఆయన కోరారు. కుటుంబ కౌన్సెలింగ్ పాత్రను కూడా ఆయన నొక్కిచెప్పారు, తల్లిదండ్రులు , బంధువులకు సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. వారు రోగులకు వారి గతాన్ని పదే పదే గుర్తు చేయవద్దని, నిర్మాణాత్మక కార్యకలాపాలను చేపట్టేలా వారిని ప్రోత్సహించాలని ఆయన కుటుంబాలకు సూచించారు.గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ, వ్యసనపరులు ముందుగా మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను వ్యక్తిగతంగా గ్రహించి చికిత్స పొందాలని చెప్పారు. యువతను చెడగొడుతున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల సరఫరాపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మాదకద్రవ్యాలు, గంజాయి అక్రమ రవాణాపై ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటోందని కూడా ఆయన హైలైట్ చేశారు. ప్రముఖ మనోరోగ వైద్యుడు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి ఇండ్ల శాంతివన్ దశాబ్ద కాలంగా వేలాది మంది రోగులకు సేవ చేస్తున్నారని గుర్తు చేసుకున్నారు. చిన్న వయసులోనే తన కెరీర్‌ను ప్రారంభించి, ఇప్పటికే 5,000 మందికి పైగా రోగులకు చికిత్స అందించి, మనోరోగచికిత్సలో విద్యాపరమైన చొరవలతో రోగి సేవను సమతుల్యం చేసిన డాక్టర్ విశాల్ రెడ్డిని ఆయన ప్రశంసించారు. డాక్టర్ విశాల్ రెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు, మద్యపాన వ్యసనం, ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యొక్క భయంకరమైన పెరుగుదలను ప్రస్తావించారు. ఇది యువతను నిరాశ, దూకుడు, ఆత్మహత్య ప్రయత్నాలలోకి నెట్టివేస్తుందని ఆయన అన్నారు. ఒకసారి బానిసైన తర్వాత, సరైన జోక్యం లేకుండా వ్యక్తులు దానిని విడిచిపెట్టడం చాలా కష్టమని ఆయన చెప్పారు. ఇండ్లాస్ శాంతివన్‌లో కౌన్సెలింగ్, పునరావాసం ద్వారా, అంకితభావంతో కూడిన సిబ్బంది మద్దతుతో చాలా మంది రోగులు సాధారణ జీవితానికి తిరిగి వస్తున్నారన్నారు.

## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు రోడ్లు ధ్వంసం



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో సోమవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. దీంతో డెహ్రాడూన్‌లో సహస్త్రధార ప్రాంతంలో వరదలు సంభవించి రోడ్లు కొట్టుకుపోయాయని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం మంగళవారం వెల్లడించింది. ఈ వరదల్లో చిక్కుకుపోయిన వారికి ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఇక ఉత్తరాఖండ్ జిల్లాలో వరదలు రావడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని సమాచారం. దేవభూమి ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో సహా వంద మందికిపైగా ప్రజలను రెస్క్యూ దళం కాపాడింది. వర్షాల వల్ల సహస్త్రధార, మాల్ దేవతా, ముస్సోరీ ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి 300 - 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఈ వరదల వల్ల సహస్త్రధార, డెహ్రాడూన్‌లో కొత్త దకాణలు దెబ్బతిన్నాయి. ఈ వార్తవిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు.

## దసరా సరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండరాదు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా సరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కెనాల్ రోడ్, వినాయకుని గుడి, వన్ టౌన్ ప్రాంతాలు పర్యటించి దసరా శరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రపంచ వ్యాప్తం గా వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి లోపం ఉండరాదని, విజయవాడ నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేసే వసతులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం ఏ పాయింట్ల వద్ద కల్పిస్తున్నారు క్యూలైన్ల వద్ద సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, ఉచిత చెప్పుల స్టాండ్, మరుగుదొడ్ల పాయింట్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కెనాల్ రోడ్ల వద్ద పాడైపోయిన ఫెన్సింగ్ గమనించి త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఫోన్ క్రేజ్‌లో చిక్కి చితికిపోతోన్న యువత



ప్రతి తరం తమ ఉనికిని, సమాజంలో తమ గుర్తింపును చాటుకోవడానికి కొన్ని చిహ్నాలను వెతుకుతుంది. ఒకప్పుడు అది బట్టలు, ఖరీదైన గడియారాలు, బైక్‌లు లాంటి వాటి రూపంలో ఉండేది. కానీ నేటి యువతకు, ముఖ్యంగా జెన్ జెడ్ యువతకు, ఆ గుర్తింపు గాడ్జెట్‌ల రూపంలో మారిపోయింది. ఈ క్రమంలో ఐఫోన్ ఒక సాధారణ కమ్యూనికేషన్ పరికరం స్థాయిని దాటి, ఒక స్టేటస్ సింబల్ గా రూపాంతరం చెందింది. భారతదేశంలో గత పదేళ్లలో ఐఫోన్ క్రేజ్ విపరీతంగా పెరిగింది. ఇది కేవలం ఫోన్ మాత్రమే కాదు... ఒక సామాజిక హోదాకు నిదర్శనంగా మారింది. తమ స్నేహితుల మధ్య వెనుకబడిపోకుండా ఉండటానికి.. సమాజంలో "ఫిట్ ఇన్" కావడానికి, చాలామంది యువత కొత్త ఐఫోన్ మోడల్‌ను కొనుగోలు చేయడమే తమ గౌరవంగా భావిస్తున్నారు. ఈ కారణంగా యువత ప్రమాదకరమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.ప్రమాదకరమైన ఫలితాలు తక్కువ ఆదాయం ఉన్నప్పటికీ.. యువత నెలల తరబడి భారీ ఈఎంఐ కట్టడానికి సిద్ధపడుతున్నారు. కొందరు తమ సామర్థ్యానికి మించి డబ్బు ఖర్చు చేసి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. టీనేజర్లు తమ తల్లిదండ్రులపై ఐఫోన్ కొనివ్వమని అతి ఒత్తిడి తెస్తున్నారు, వారి ఆర్థిక పరిమితులను పట్టించుకోవడం లేదు. ఐఫోన్ కొనివ్వలేదని నిరాశతో ఆత్మహత్యలు, లేదా ఇతర ప్రమాదకర చర్యలకు పాల్పడిన సంఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ క్రేజ్ దొంగతనాలు, మోసాలు, విలువైన వస్తువులను అమ్మి ఫోన్ కొనే ప్రయత్నాలకు దారితీస్తోంది. ఇది యువత భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది. సోషల్ మీడియా ప్రభావం సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్లు, సినీ తారలు, ప్రముఖులు ఐఫోన్‌ను ఒక విజయానికి చిహ్నంగా ప్రదర్శించడం వల్ల, యువతలో ఈ భావన మరింత బలపడుతోంది. ఫోన్ మోడల్ మారినప్పుడల్లా తమ ఫోన్లను ప్రదర్శించడం, కొత్త ఫీచర్లను చూపించడం అనేది యువతలో ఒక ఆరాధన భావాన్ని కల్పిస్తోంది. ఈ సమస్యకు పరిష్కారం ఏంటి? ఆర్థిక అవగాహన అవసరం. యువతకు డబ్బు విలువ, పొదుపు, బాధ్యతాయుతమైన ఖర్చుల గురించి నేర్పించడం చాలా ముఖ్యం. తమ సంపాదనకు మించి ఖర్చు చేయకూడదని అర్థం చేసుకోవాలి. తల్లిదండ్రుల పాత్ర ముఖ్యం. పిల్లలకు కేవలం కోరికల కోసం కాకుండా, జీవితానికి అవసరమైన సరైన విలువలు, బాధ్యతను నేర్పించాలి. అవసరం, ఆడంబరం మధ్య తేడాను స్పష్టంగా వివరించాలి.ఫోన్ కంపెనీలు తమ ఉత్పత్తులను మార్కెట్ చేయడానికి ఉపయోగించే వ్యూహాలను యువత అర్థం చేసుకోవాలి. ఒక ఫోన్ అనేది కేవలం ఒక సాధనం మాత్రమే, అది వ్యక్తిత్వాన్ని లేదా గౌరవాన్ని నిర్ణయించదు అనే విషయాన్ని గ్రహించాలి. ఐఫోన్ నిస్సందేహంగా ఒక ప్రపంచ స్థాయి ఉత్పత్తి. దాని నాణ్యత, సాంకేతికత అద్భుతమైనవి. అయితే అది యువత జీవన విధానాన్ని, విలువలను నిర్వచించే స్థాయికి చేరుకోవడం ఆందోళన కలిగించే అంశం. నిజమైన విజయం అనేది ఖరీదైన ఫోన్‌తో రాదు, కష్టపడి సాధించుకున్న అవకాశాలు, కలలు, నైపుణ్యాలతో వస్తుంది. యువత తమ భవిష్యత్తు కోసం ఆలోచించాలి, ఫోన్ కోసం కాదు, తమ స్వప్నాల కోసం కష్టపడితేనే నిజమైన విజయం సాధ్యమవుతుంది.

## ఎమ్మెల్యే గడ్డం వినోద్ జన్మదినం సందర్భంగా కన్నెపల్లిలో సంబరాలు...

**బెల్లంపల్లి సెప్టెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు పిలుపు మేరకు, కాంగ్రెస్ పార్టీ కన్నెపల్లి మండల అధ్యక్షుడు పప్పుల రామాంజనేయ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ జన్మదినం ఘనంగా జరుపుకున్నారు.కన్నెపల్లి మండల కేంద్రంలో టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించగా, మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీహరి రావు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్, మాజీ కో ఆప్షన్ మెంబర్ అంకూస్, నాయకులు బట్టు శ్రీనివాస్, తనుగుల శంకర్, పెంటయ్య, దేవయ్య, మాజీ ఉపసర్పంచులు గడ్డల వెంకటేష్, మొర్ల సుధాకర్, అట్ల సురేష్, పార్టీ నాయకులు సత్తీష్, డిష్ రాజు, పెద్దన్న, పూదరి వెంకన్న, బోరిగాం జలపతి, నామ్దేవ్, మహేష్, అభిలాష్, భాస్కర్, వెంకటి, ప్రశాంత్, రాజేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.....

# టీడీపీ నేతల ఆరోపణలపై సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ విచారణకు సిద్ధం

**● తప్పు చేసినట్లు తేలితే జైల్లో పెట్టండి ● అధికార పార్టీ నేతలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన కృష్ణా జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని).**
**● ఒక్కో ట్యాంకర్ కు రూ.5 లక్షల సంపాదన ● ప్రతీ చోటా కొల్లు రవీంద్ర బినామీలే ● ఆధారాలతో సహ మంత్రి కొల్లు రవీంద్ర భాగోతాన్ని ఎండగట్టిన పేర్ని నాని.**

**మచిలీపట్నం సెప్టెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తాను దేవుడి భూములు కొట్టేశానంటూ తెలుగుదేశం పార్టీ నేతలు చేస్తున్న ఆరోపణలపై వైయస్సార్సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని ఖండించారు. మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ... గొల్లపూడి దేవుడి భూముల్లో అధికార పార్టీ నేతల అవినీతి బాగోతాన్ని బయటపెట్టానన్న దుగ్ధతో... తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన తేల్చి చెప్పారు. తనపై వచ్చిన ఆరోపణలమీద సిట్టింగ్ జడ్జ్ లేదా సీబీఐ విచారణ కు తాను సిద్ధమని సవాల్ విసిరారు. రాష్ట్రంలో డీజిల్ మాఫియా సహా పలు అక్రమాలకు మంత్రి కొల్లు రవీంద్ర కేంద్ర బిందువని ఆయన చేస్తున్న అక్రమాలను ఆధారాలతో సహా మీడియాకు వివరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

**అన్ని అనుమతులతో కొనుగోలు చేసిన ఆస్తి అది..** మచిలీపట్నంలో గొర్రిపాటి గోపీచంద్ తెరవెనుక మంత్రి, ఎమ్మెల్యే హోదా అనుభవిస్తున్నారు. మాచవరం బైపాస్ రోడ్డులో దేవుడి ఆస్తిని లింగం ఆనంద్ అనే బినామీ పేరుతో దోచుకున్నానని ఆరోపించారు. అదే విధంగా 2005లో నా భార్య పేరు మీద 500 గజాలు, ఆమె తండ్రి పేరు మీద మరో 500 గజాలు దేవుడి ఆస్తి దోచుకున్నానని ఆరోపించారు. కనీస సాక్ష్యాధారాలు కూడా పరిశీలించకుండా నా మీద విషం చిమ్మారు. మాచవరంలో విశ్వేశ్వరస్వామి వారికి 7.50 ఎకరాలు, దానికి అనుకుని శ్రీరంగనాయకస్వామి వారి ఆస్తి సుమారు 8 ఎకరాలు ఉంటాయి. నేను ఈ ఆస్తి కొట్టేశానని.. బందరులో రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న వ్యక్తి మాట్లాడారు. బందరులో విశ్వేశ్వరస్వామి వారికి 7.50 ఎకరాల భూమి ఉంటే అందులో 3 ఎకరాలు పై ఒకటి, 50 సెంట్లు పై మరొకటి మొత్తం రెండు కేసులు నమోదు కావడంతో ఈ వివాదం కోర్టులో ఉంది.అప్పటి ఎండోమెంట్స్ అధికారులు ... ఆక్రమణలు, కోర్టు కేసులు వల్ల ఈ భూమి వేలం వేస్తున్నామని చెప్పారు. ఆ సందర్భంలో విశ్వేశ్వరస్వామికి చెందిన 7 ఎకరాల భూమి వేలం వేస్తే.. అందులో దాదాపు వంద మందికి వరకు పాల్గొన్నారు. ఈ వేలంలో సూర్య అండ్ సన్స్ బాబు తరపున పంచకర్ల రమేష్, రమణి, మిరియాల కుటుంబీకులు పాడుకున్నారు. మరోవైపు 2006లో రంగనాయకస్వామి భూమి కూడా బహిరంగ వేలానికి వస్తే... ఈ వేలం పాటను అప్పటి దేవాదాయశాఖ ఆర్జేసీ నిర్వహిస్తే... ఈ వేలంలో లింగం రమణమూర్తి రెండు ఎకరాలు, గూడూరుకి చెందిన సంగా మధుసూదనరావు అండ్ పార్టీ మరో 2 ఎకరాలు, మేకల సుబ్బారావుగారి కుటుంబం 1.33 ఎకరాలు పాడుకున్నారు. దేవాదాయాశాఖలో మిగిలిన అధికార్లు ఇప్పటికీ శాఖలో ఉన్నారు. 2006లో ఈ వేలం జరిగితే 2011లో సేల్ కన్ఫర్మేషన్ వచ్చిన తర్వాత వేలం పాడుకున్న మూడు పార్టీల వారందరూ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇది వాస్తవం కాగా... షాడో మంత్రి గారు ప్రెస్ మీట్ లో దేవుడు ఆస్తులు కొట్టేశారని ఆరోపిస్తూ... నా భార్య, మామయ్య పేరుతో డాక్యుమెంట్లు చూపించారు. వాస్తవానికి ఆ దేవాదాయ భూములు 2006లో వేలం వేయగా... 2011లో సేల్ కన్ఫర్మేషన్ తర్వాత మూడు పార్టీలు రిజిస్ట్రేషన్ చేసుకుంటే వారి దగ్గర నుంచి 2022లో మేం ఇద్దరి పేరు మీద 1000 గజాలు కొనుగోలు చేశాం. మేం సక్రమంగా అన్ని అనుమతులుతో కొనుక్కుంటే కూడా దొచుకున్నామని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.

**నా మీద అవినీతి ముద్రకు విశ్వప్రయత్నాలు...** 2024లో మచిలీపట్నంలో మేం ఓడిపోయిన వెంటనే కొల్లు రవీంద్ర అనుంగ అనుచరుడు బాలాజీ, గోపీచంద్ సన్నిహితుడు దిలీప్ ఇద్దరూ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నా కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు నాతో రాజకీయంగా ఉంటున్న 70 సహచరుల ఆస్తుల డాక్యుమెంట్లను తీసుకున్నారు. అదే విధంగా 2024లో నా ఐటీ రిటర్న్ కూడా తీసుకున్నారు. వీటన్నింటినీ ఢిల్లీ తీసుకుని వెళ్లి ఓ ఎంపీ సహాయంతో



అక్కడ ఆదాయపుపన్నుశాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. ఈడీకి కూడా దిలీప్ అనే వ్యక్తితో పిటిషన్ పెట్టించారు. పేర్ని నాని అనే నన్ను అవినీతిపరుడిగా చిత్రీకరించి జైల్లో వేయాలన్న కాంక్షతోనే ఈ మొత్తం తతంగాన్ని నడిపించారు. విజిలెన్స్ అధికారులు కూడా విచారణ చేశారు. ఇన్ని విచారణలు నా మీద, నా కుటుంబ సభ్యుల మీద, నా తో కలిసి తిరిగిన వారి మీద చేసినా ఏం దొరక్కపోవడంతో ఇప్పుడు నేను దేవుడి ఆస్తిని దోచుకున్నానని కొత్తగా ఆరోపణలకు దిగారు. ఎన్నికలు అయిన వెంటనే ఎందుకు మాట్లాడలేదు అంటే... దానికి చాలా పెద్ద కారణం ఉంది.

**మీ అక్రమాలు బయటపెట్టడంతో ఉలికిపాటు...** గొల్లపూడిలో 40 ఎకరాలు దేవుడి ఆస్తి వేలానికి సంబంధించి.. మీ తప్పుడు ఆలోచనలు బట్టబయలు చేశానన్న దుగ్ధతో నా మీద తిరిగి ఆరోపణలకు దిగారు. 2017లోనే తెలుగుదేశం నాయకులు ఈ భూమిపై కన్నేసి... వాటిని కనకదుర్గమ్మకు దత్తత ఇచ్చారు. విజయవాడ వేదికగా దుర్గగుడి ఈవో ద్వారా ఈ భూములను కాజేయాలన్న దురాలోచనతోనే ఈ పథకం వేశారు. ఈ గుడి అత్యంత దుర్భరస్థితిలో ఉంది. దాని గురించి పట్టించుకోని కొల్లు రవీంద్ర గారు.. ఇప్పుడు ఆ భూములు కాజేయాలన్న దురుద్దేశంతోనే ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్.జగన్ గారితో మాట్లాడి ఆ గుడిని దుర్గగుడి నుంచి డీ ఆడాప్షన్ చేయించి.. రూ.2 కోట్లతో అంచనాలు రూపొందించాం. ఈ మొత్తంలో 10 శాతం భక్తుల విరాళాల రూపంలో ఇవ్వాల్సి ఉంటే.. నా కుటుంబం రూ.1లక్ష విరాళం ఇచ్చింది. మొత్తం రూ.18 లక్షలు వసూలు చేశాం. మరికొంతమంది వస్తు రూపేణా సాయం చేశారు. ఆ విధంగా ఆలయ నిర్మాణం కూడా పూర్తైంది. ఇప్పుడు మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.400 కోట్ల ఖరీదు చేసే దేవుడి భూమిని ఇప్పుడు 99 ఏళ్ల లీజుకు కలెక్టర్ లక్ష్మీషా కేటాయించారు. అక్కడ 5 ఎకరాల్లో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్టు నిర్మిస్తామని చెబుతున్నారు. అంటే గోల్ఫ్ కోర్టు సాకుతో విజయవాడ క్లబ్ తరహాలో పేకాట క్లబ్బు పెట్టాలన్నది మీ ఆలోచన. ఈ క్లబ్ లో సభ్యత్వం స్విమ్మింగ్ పూల్, బార్ అన్ని సౌకర్యాలుంటాయి, రూ.15-20 లక్షలతో క్లబ్ మెంబర్షిప్ ఇస్తామని కొల్లు రవీంద్ర గారి మనుషులు తిరుగుతున్నారు. మరో 35 ఎకరాల్లో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తామని ప్రైవేటు వ్యక్తులు చెబితే కలెక్టర్ గారు ఏ విధంగా రికమెండ్ చేస్తారు ? నారా లోకేష్ రెడ్ బుక్ పరిపాలనలో చివరకు ఐఏఎస్ అధికారులు కూడా ప్రయివేటు వ్యక్తుల కోసం భయపడి లేఖ రాస్తారా?

**జాతర పేరుతో దోపిడీ..** టీడీపీ నాయకులు బెజవాడలో డయేరియాతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పరామర్శకు పోలేదు. గుంటూరు జిల్లాలో తురకపాలెంలో ప్రజలు చనిపోతున్నా వెళ్లలేదు కానీ బోసిడీకె పట్టాభి లాండి వాళ్లు ఇక్కడికి వచ్చి గుళ్లూ, గోపురాలు తిరగడానికి మాత్రం టైం ఉంటుంది. కొల్లు రవీంద్రగారు ఇప్పటికి మూడు దఫాలు గొల్లపూడి గుడికి వెళ్లారు. ఇప్పటివరకు రూ.3-4 కోట్ల విలువ చేసే మట్టితో దేవుడి భూమిని మెరక చేశారు. దీనిపై దేవుడి ఆస్తిని కాపాడాలంటూ... ఎండోమెండ్ కమిషన్ గారు జిల్లా కలెక్టర్ కి లేఖ రాశారు. ఇంతకన్నా రెడ్ బుక్ రాజ్యాంగం, పాపం ఉంటుందా? ఈ మట్టి ఎక్కడిదో, ఎవరు తోలారో తేల్చాల్సిన బాధ్యత మీకు లేదా కొల్లు రవీంద్రగారూ ? మరోవైపు దేవుడి భూములు దగ్గరకు వచ్చిన పట్టాభి మాట్లాడుతూ కౌలుదారులకు రూ.15 లక్షలు ఇచ్చాం, కౌలుదారులకు రూ.45 లక్షలు ఇస్తున్నామని చెబుతున్నాడు. ఈ రూ.65 లక్షలు ఎవరి అకౌంట్ లో డబ్బులు ? మట్టి తోలడానికి మరో రూ. 3-4 కోట్లు ఖర్చు ఎక్కడ నుంచి తెచ్చారు? దేవుడికి ఆదాయం వస్తుంది కదా అంటున్నారు. ఏ రూపంలో ఆదాయం వస్తుందని అడుగుతున్నాం. పేకాట క్లబ్బులా, మాంసం, మద్యం దుకాణాలు పెడుతున్నారా? 2025లో చంద్రబాబు నాయుడు దేవాదాయశాఖ ద్వారా ఇచ్చిన ఆదేశాల్లో .. విద్య, వైద్యం, ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా సేవలు చేసే వాళ్లకు నామినేషన్ విధానంలో ఉచితంగా దేవుడి ఆస్తులు ఇవ్వొచ్చని చెప్పారు. మరి ఎండోమెంట్ కమిషనర్ కి జీవోలు, చట్టాలు, హైకోర్టు తీర్పులు పట్టవా? దీనికి కొల్లు రవీంద్ర, ఎంపీ, కలెక్టర్ అందరూ సమాధానం చెప్పాలి. ఎండోమెంట్ చట్టం ప్రకారం దేవుడి ఆస్తులను వేలం ద్వారా తప్ప నామినేషన్ విధానంలో ఇవ్వకూడదని స్పష్టం చేస్తోంది. అవన్నీ తుంగలో తొక్కారు. 56 రోజుల్లో సుమారు రూ.4 కోట్లు ఖర్చు పెట్టారంటే... మీకు ఎంత ఆదాయంవస్తుంది. ఏం చేస్తే వస్తుంది. హిందూ దేవాలయాల ఆస్తిని, ఉద్యోగాలను అన్యమతస్థులకు ఇవ్వకూడదు అని నిబంధన ఉంది. అలాంటప్పుడు నాన్ వెజ్ రెస్టారెంట్లకు, బార్ షాపులకు ఇవ్వొచ్చా? ఉత్సవాల పేరుతో మీరు 30 ఎకరాల దేవుడి భూమిలో 3-4 అడుగుల మేర కప్పిన మట్టిని ఎవరు తొలగిస్తారు? అది మరలా వ్యవసాయానికి పనికి వస్తుందా? అంటే భవిష్యత్తులో కూడా మీరు తప్ప మరొకరు కౌలుకు తీసుకునే వీలు లేదు. ప్రభుత్వ అండదండలు ఉంటే తప్ప అది సాధ్యం కాదు. ముందు మీరు వేసుకున్న ప్రణాళిక ప్రకారం ఏడాదికి రూ.500 చొప్పున 99 ఏళ్లకు లీజుకు తీసుకోవాలనుకున్నారు. మీడియా మీ బాగోతం బట్టబయలు చేయడంతో తేలుకుట్టిన దొంగల్లా ఈ 56 రోజుల ఉత్సవాలను తెరపైకి తెచ్చారు. 56 రోజులకే రూ.45 లక్షలు వస్తే.. మిగిలిన రోజులకి ఇంకా ఎక్కువ ఆదాయం వస్తుందేమో కదా? ఎందుకు వేలం పెట్టడం లేదు ? బెజవాడ దుర్గమ్మ ఉత్సవాలకు పోటీగా ఇక్కడ ఉత్సవాలా?

**నాపై ఏ విచారణకైనా సిద్ధం** బందరు ప్రజలు, తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలను ప్రశ్నిస్తున్నాను. నేను దేవుడు ఆస్తిని కొట్టేశానని చెబుతున్నగోపీచంద్ గారు ..2006లో జరిగిన దేవుడి భూముల వేలంలో ఆయన భార్య రాజేశ్వరమ్మతో సహా వేలంలో పాల్గొన్నారా? లేదా? ఆలయ రికార్డులు తనీఖీకి మీరు సిద్ధమా? కేవలం నన్ను అవినీతి పరుడిగా చిత్రీకరించడానికి మీరు 2020 నుంచి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. తెలుగుదేశానికి చెందిన చైతన్యరథం పత్రికలో నాకు రూ.5వేల కోట్ల ఆస్తులు, పెద్ద కోట లాంటి ఇళ్లు అని రాశారు. మీరిప్పుడు మైనింగ్ మంత్రి కదా... నా దగ్గర ఎంత మామూళ్లు తీసుకుని నా మైన్స్ జోలికి రావడం లేదు రవీంద్రగారూ? నేను బైపాస్ రోడ్డులో వైశ్యుల ఆస్తి ఆక్రమించానని ఆరోపించారు, మరెందుకు నన్ను జైల్లో వేయడం లేదు. నేను దేవుడి ఆస్తిని ఆక్రమించుకుంటే నన్ను అరెస్టు చేయండి. మెడికల్ కాలేజీ, పోర్టుతో పాటు నేను చేసిన అభివృద్ధి కార్యాక్రమాలు మీరు చేశామని చెప్పుకుంటున్నారు.
మీరు చెప్పిన దేవాదాయశాఖ భూముల మీద సీబీఐతోనే, హైకోర్టు జడ్జితోనే విచారణ చేయించాలని మీకు ఛాలెంజ్ చేస్తున్నాను. తప్పు చేశానని నిరూపణ అయితే జైల్లో వేయండి.

## స్థానిక లారీ ఓనర్లకు న్యాయం చేయాలి

**టిడిపి మండల మాజీ అధ్యక్షుడు రామినేని రాజా**




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక టిప్పర్ లారీ ఓనర్స్ మరియు డ్రైవర్లకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని, టెండర్ వద్దు - స్థానికత ముద్దు అంటూ నినాదించారు తెలుగుదేశం పార్టీ నాయకులు రామినేని రాజా. మంగళవారం నాడు టిప్పర్ లారీ ఓనర్ సొసైటీ సభ్యులు కోయ వెంకట్రావు మైల సైదులు ఉప్పుతల గోపాలరావు ఆధ్వర్యంలో జూపూడి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి కరపత్రాలు పంచారు. లారీ ఓనర్లకు మద్దతుగా ర్యాలీలో పాల్గొని నినాదించారు రాజా.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులుగా ఎన్ టి టి పి ఎస్ ద్వారా నష్టపోయి, కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తుంటే, బూడిద కాంట్రాక్ట్ ద్వారా స్థానికుల జీవనోపాధికి అడ్డం పడుతున్నారని అన్నారు. బూడిద రవాణా ఆధారంగా ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, వారి కుటుంబ పోషణ ఇప్పుడు ప్రశ్నార్ధకంగా మరిందన్నారు. జెన్కో యాజమాన్యం మొండి వైఖరి విడనాడి పునర్ ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం కొల్లిమర్ల నరసింహస్వామి, సైకం సాంబశివరావు, గరికపాటి శివ, అవిటి రాజేశ్వరరావు, కాకి రాఘవ, బొంత గంగరాజు, జి పిచేశ్వరరావు, కె నాగరాజు, రామినేని భవాని, ప్రసాద్ రామినేని, చంద్రశేఖర్ దొప్పలపూడి, మురళీకృష్ణ మరియు స్థానిక ప్రజలు, లారీ డ్రైవర్లు ఓనర్లు పాల్గొన్నారు.

## బామ్మ ముచ్చట్లు



సత్పురుషుల సహవాసము
ఎల్లవేళలా క్షేమము
అభివృద్ధి సోపానము
జీవితమిక సుఖాంతము
మహనీయుల దారిలో
వారు చేయు బోధలో
ఎన్నెన్నో లాభాలు
కన్నవారి నీడలో
స్నేహితుల మాటల్లో

వారు చూపు ప్రేమల్లో
ప్రవహించు ఆనందము
వారి గుండె కోవెలలో
పసి పిల్లల నోటిలో
ప్రవహించే ఏటిలో
ఉపయోగం మెండుగా
అనురాగపు కోటలో

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## కిరణ్ పాల్ కు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ప్రధానం చేసిన ఎన్ యు జె (ఐ) న్యూఢిల్లీ

**● కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు బెరాకా మినిస్ట్రీస్ కిరణ్ పాల్... ● ప్రముఖ న్యాయవాది, ఫార్మర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకి శెట్టి బాలాజీ.**

**మచిలీపట్నం సెప్టెంబర్ 16 :(వార్తా ప్రభ** కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు బేరాక మినిస్ట్రీస్ కిరణ్ పాల్ అన్నారు ప్రముఖ న్యాయవాది, ఫార్మర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ .బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ కు జర్నలిస్టుల జాతీయ సంఘం నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రధానం చేయటం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఇటీవల విజయవాడ ఐలాపురం శ్రీరామ ఫంక్షన్ ప్యాలెస్ లో నిర్వహించిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమావేశాల్లో కిరణ్ పాల్ ఈ అవార్డును అందుకోవాల్సి ఉండగా నాడు విదేశాల్లో ఉన్న కారణంగా మంగళవారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని మచిలీపట్నం బెరాకా మినిస్ట్రీస్ కార్యాలయంలో ముఖ్యఅతిథి లంకిశెట్టి బాలాజీ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి కిరణ్ పాల్ కు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ప్రజాహితంకై నిరంతరం శ్రమిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న మహనీయుడు కిరణ్ పాల్ సేవలు ఆదర్శనీయం అన్నారు. ప్రభుత్వపరంగా సహాయం కోరి ప్రజా ప్రతినిధుల వద్దకు వచ్చిన వారిని సైతం మిరాకా మినిస్ట్రీస్ వైపు మార్గం చూపుతున్నారంటే... కిరణ్ పాల్ అందిస్తున్న సేవలకు నిదర్శనం అన్నారు. పురస్కార గ్రహీత కిరణ్ పాల్ మాట్లాడుతూ జర్నలిస్టుల జాతీయ సంఘం ఎన్ యు జె (ఇండియా) న్యూఢిల్లీ వారు ప్రకటించిన ప్రతిష్టాత్మక పురస్కారాన్ని సమాజ హితకరుడు , అభ్యుదయ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ చేతులమీదుగా



అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ అవార్డుకు తనను ఎంపిక చేయడం పట్ల ఎన్ యు జె (ఇండియా) అధ్యక్షుడు సురేష్ శర్మ, ప్రధాన కార్యదర్శి త్రియుగ నారాయణ, ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్ కు , కార్యవర్గ సభ్యుడు సింహాద్రి కృష్ణప్రసాద్ ఇతర సంఘ పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## జోగి నీ అవినీతి చరిత్ర పై చర్చిద్దాం వస్తావా...?

**● నీ అవినీతి బాగోతం ఆధారంతో నిరూపిస్తా.. ● నాడు మంత్రిగా విచ్చలవిడి బూడిద దోపిడీ చేసింది నువ్వు కాదా....? ● మైలవరం అభివృద్ధికి ప్రజాదరణతో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే వసూల్ ప్రసాద్ ● జోగి రమేష్ పై మండిపడ్డ జంపాల సీతారామయ్య**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ మంత్రి జోగి రమేష్ అవినీతి సాక్షాదారుల తో సహా నిరూపిస్తానని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. మంగళవారం నాడు ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అధికారం అడ్డుపెట్టుకొని బూడిద డంప్ ఏర్పాట్ల కోసం, ప్రయారిటీ ట్రిప్పుల లోడింగ్ కోసం జోగి సోదరుడు, కుటుంబ సభ్యులు చేసిన అవినీతి అందరికీ తెలుసునని అన్నారు. అవినీతి చిట్టా ఆధారాలతో సహా బయట పెడతానని,ఇబ్రహీంపట్నంలోని గాంధీ బొమ్మ సెంటర్ కు ఎప్పుడు రమ్మంటే అప్పుడు వస్తా అని సవాల్ విసిరారు. స్థానికుడు అని చెప్పుకునేందుకు జోగి సిగ్గుపడాలని, మంత్రిగా ఆయన మైలవరానికి ఏం చేశారో సమాధానం చెప్పాలని అన్నారు. కనీసం జోగి సొంత వార్డులో 20 సంవత్సరాలుగా వారి వ్యతిరేక పార్టీ గెలుపొందడం గుర్తుంచుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తే మైలవరం ప్రజలు చీకుట్టారన్నారు. పెడన లో రెండుసార్లు గెలుపొంది అక్కడనుండి పారిపోయి పోటీచేసి అత్యధిక మెజార్టీతో ఓడిపోయిన తనడు జోగి అన్నారు. మైలవరం నియోజకవర్గంలో రెండోసారి పోటీ చేసి ప్రజాదరణతో అత్యధిక మెజార్టీ తో చరిత్ర సృష్టించిన ఘనత ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అని ఆయన గురించి మాట్లాడే నైతిక హక్కు జోగి రమేష్ కు లేదని అన్నారు.తన ఉనికిని కాపాడుకునేందుకు బూడిద



రాజకీయం మొదలుపెట్టాడని తెలిపారు. రాజకీయ బిక్ష పెట్టిన రాజశేఖర్ రెడ్డి భార్యను నిండు సభలో అవమానించిన ఘనుడు జోగి రమేష్ అని, స్థానిక లారీ ఓనర్లకు న్యాయం చేసేందుకు ఎమ్మెల్యే, ఎంపీ కృషి చేస్తుంటే రాజకీయంగా వాడుకునేందుకు జోగి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా జోగి తన పద్ధతి మార్చుకో పోతే మరోసారి ప్రజలు చేతిలో చావు దెబ్బ తప్పదని హెచ్చరించారు.

## సత్యసాయి శతజయంతి వేడుకలకు అందరికీ ఆహ్వానం

**సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ లక్షణ రావు**





**ఏలూరు, సెప్టెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భగవాన్ సత్యసాయి బాబా వారి శతజయంతి వేడుకలు నవంబరు నెలలో పుట్టపర్తి ప్రశాంతి నిలయం నందు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని సేవా సంస్థల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లక్ష్మణరావు తెలిపారు. ఏలూరు సత్యసాయి సేవా సమితి లో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 23 న జరిగే సత్యసాయి 100 వ పుట్టినరోజు సందర్భంగా దేశ విదేశాల నుండి సుమారు 15 లక్షలమంది భక్తులు హాజరు అవుతారని చెప్పారు ప్రధాన మంత్రి మోడీ తో సహా అనేక దేశాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు తో పాటు అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నాయకులు,అధికారులు వస్తున్నారని తెలిపారు. సత్యసాయి జయంతిని రాష్ట్ర పండుగగా ఇప్పటికే మన రాష్ట్రం తో పాటు తెలంగాణా, మహారాష్ట్ర,ప్రభుత్వాలు ప్రకటించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా జిల్లాలో 40 నూతన భజన మండళ్లు ప్రాంభించినట్లు జిల్లా అధ్యక్షులు కానుమిల్లి శశిశేఖర రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో గారపాటి శాంతి,వెంకటేశ్వరరావు, పైడేటి రామా రావు,కానుమిల్లి లక్ష్మి, సోడిశెట్టి శాంతకుమార్ ,గోగినేని రామనాధ్ బాబు, చిన్నం రాజు,కె ఎల్ ఎన్ మూర్తి ,సత్యసాయి సేవదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఒకే ప్రయత్నంలో రెండు సర్కారు కొలువులు.



**కడప: సెప్టెంబర్ 16 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించాడు గోవర్ధన్ యాదవ్. తన మొదటి ప్రయతనంలోనే ఒకేసారి టీచర్ ఉద్యోగం మరియు సివిల్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ప్రతి కూల పరిస్థితుల్లోనూ తన లక్ష్యం వైపు క్రమశిక్షణతో ముందుకు సాగిన ఆయన విజయగాథ ఇప్పుడు యువతకు స్ఫూర్తిగా మారింది.మేకల గురు గోవర్ధన్ యాదవ్,76.436 మార్కులు సాదించి 200ర్యాంకుతో ఉద్యోగం సాధించారు.గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ, "ఒక్కో పరీక్ష ఒక్కో లక్ష్యాన్ని చేరుకోవడానికి ఒక మెట్టు. నిరంతర కృషి, అచంచలమైన పట్టుదలతో మా అమ్మగారి కోరిక మేరకు టీచర్ సాధించానని తెలిపారు. పేద విద్యార్థులు మంచి విద్యనూ అందిస్తూ తీరిక సమయంలో గ్రూప్-1 చదువుతానని తెలిపారు.

## డ్రగ్స్ యువత భవిష్యత్తు నాశనం చేస్తుంది.




**మచిలీపట్నం సెప్టెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల లో ఈగల్ టీం డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని తెలిపారు. మత్తు పదార్థాలు వాడటం వల్ల శరీరంలో జరిగే మార్పులను, అనారోగ్య సమస్యలు గురించి తెలిపారు. సమాజానికి మారకద్రవ్యాల వినియోగించడం వల్ల కలుగుతున్న నష్టమును విద్యార్థులకు వివరించారు. ఈ డ్రగ్స్ కలిగియున్న అమ్మిన, వినియోగించిన,రవాణా చేసిన నేరముగా పరిగణించబడుతుందని పోలీసులు విద్యార్థులకు తెలిపారు.మాదక ద్రవ్యాల గురించి వాటి యొక్క శిక్షల పై పూర్తిగా విద్యార్థులకు అవగాహన కలిగించారు. మీ ప్రాంతాల్లో ఏమైనా మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిసినా, ఎక్కడైనా సేవించడం చూసిన ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బందర్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసు బాబు, అక్షర ఫౌండేషన్ సిబ్బంది , ఈగల్ టీం, శక్తి టీం, ఎన్జీవో ఆకురి శ్వేత ,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు వరం వాహన మిత్ర

**జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):** వాహన మిత్ర పథకం ఆటో డ్రైవర్లకు వరం లాంటిదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య తెలిపారు. పథకం అమలు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇబ్రహీంపట్నంలోని ఆటో స్టాండ్ లో ఆటో డ్రైవర్లు మంగళవారం పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ మేరకు దసరా వాహన మిత్ర పథకాన్ని అమలు చేస్తున్నారని, ఇది ఆటో డ్రైవర్లకు వరం లాంటిదని తెలిపారు. ఆటో డ్రైవర్ల కష్టాలను గుర్తించి ఈ పథకాన్ని అమలు చేస్తున్నందుకు అందరి తరపున సీతారామయ్య ధన్యవాదాలు తెలిపారు.

# గోదావరి నదిలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, సెప్టెంబర్ 16, (వార్తాప్రభ ప్రతినిధి):** ఎక్కువ ప్రాంతాల నుండి గోదావరి నదిలో నీరు చేరుతున్న దృష్ట్యా నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీర ప్రాంతాన్ని మండల తహసిల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలలో వర్షం కురుస్తున్నందున ప్రాజెక్టుల నుండి వరద నీరు గోదావరి నదిలోకి చేరుతుందని, ఈ నేపథ్యంలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఇందు కొరకు పోలీస్, మున్సిపల్ శాఖల నుండి సిబ్బందిని నియమించి గోదావరి నది తీర ప్రాంతంలో నీటి పరిస్థితిని పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళ భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా-పాక్ స్నేహబంధం..

# వచ్చేవారం ట్రంప్‌తో షరీఫ్ భేటీ..?



అమెరికా, పాకిస్థాన్ రోజురోజుకూ చేరువవుతున్నాయి. దానికి తగ్గట్టే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అగ్రరాజ్యంలో పర్యటించనున్నారు. వచ్చేవారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారని సమాచారం. సెప్టెంబర్ 25న వారి మధ్య చర్చలు జరగనున్నాయని పాక్ మీడియా కథనం పేర్కొంది

అమెరికాలో ఐరాస సభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు ఈ నెల 23 నుంచి 29 వరకు జరగనున్నాయి. ఈ క్రమంలోనే యూఎస్, పాక్‌నేతల మధ్య భేటీ జరగనుందని సమాచారం. దాయాది దేశంలో సంభవించిన వరదలు, ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడుల గురించి వారు చర్చించే అవకాశం ఉంది. అలాగే భారత్-పాక్ మధ్య ఉన్న దౌత్యపరమైన ఉద్రిక్తతలు చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ పర్యటనపై ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు.

పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అమెరికాలో వరుస పర్యటనలు చేసిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ట్రంప్ విందులో పాల్గొన్న మునీర్.. తర్వాత రెండు నెలలకే మరోసారి అక్కడకు వెళ్లారు. అమెరికా, పాకిస్థాన్ మధ్య ఉన్న పరస్పర ప్రయోజనాలే వాటిని దగ్గర చేస్తున్నాయి. ఆర్థిక సమస్యలతో కునారిల్లుతున్న ఇస్లామాబాద్‌కు ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల నుంచి సాయం అందాలన్నా, ఫైనాన్సియల్ టాస్క్‌ఫోర్స్ ఆంక్షలను తప్పించుకోవాలన్నా అమెరికా సహకారం కావాలి. బలూచిస్థాన్ తిరుగుబాటుదారులు, తెహ్రీకే తాలిబన్ దాడులను ఎదుర్కొనేందుకూ వాషింగ్టన్ తోడ్పాటు కావాలి.

భారత్‌తో దౌత్యపరమైన ఉద్రిక్తతల వేళ.. ఈ అనుబంధం అవసరం అని దాయాది భావిస్తోంది. రష్యా, చైనాల ప్రాబల్యం దృష్ట్యా వాటిని ఎదుర్కోవడానికి అగ్రదేశానికి పాక్ అవసరమవుతుంది.

పాక్‌లో అస్థిర పరిస్థితులు నెలకొంటే, అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదముంది. దీన్ని నిరోధించాలన్నా, అణ్వాయుధ టెక్నాలజీ, ముడిపదార్థాలు ఇరాన్‌లాంటి దేశాలకు అందకుండా చూడాలన్నా పాక్ తమ కనుసన్నల్లో ఉండాల్సిందేనని అమెరికా కోరుకుంటోంది. ఇలాంటి కారణాలే రెండు దేశాలను దగ్గర చేస్తున్నాయి.

ఆ రెండు దేశాలది స్నేహం కాదని, పక్కా వ్యాపారమని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

# కేదార్‌నాథ్‌కు కేబుల్‌పై వెళ్లేలా



ఉత్తరాఖండ్‌లోనని ప్రఖ్యాత జ్యోతిర్లింగ క్షేత్రమైన కేదార్‌నాథ్‌కు రోప్‌వేలో వెళ్లే అవకాశం సాకారం కానుంది. ఈ క్షేత్రాన్ని ఏడాదిలో ఆరు నెలలు మాత్రమే సందర్శించొచ్చు. ఈ సమయంలోనే ఏటా 20 లక్షల మంది భక్తులు వస్తుంటారు. రుద్రప్రయాగ్ జిల్లాలోని సోన్‌ప్రయాగ్ నుంచి కేదార్ నాథ్‌ను అనుసంధానం చేస్తూ 13 కి.మీల మేర రోప్ వే నిర్మించేందుకు రూ.4,081 కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టుకు మార్చిలో కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పనుల బాధ్యత అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు దక్కింది. ఆరేళ్లలో పూర్తి చేయనుంది. - ప్రస్తుతం కేదార్‌నాథ్ వెళ్లేందుకు సోన్‌ప్రయాగ్ వరకే రోడ్డుంది.

అక్కడ నుంచి యాత్రికులు కొండమార్గంలో 17 కి.మీ. నడవాల్సి వస్తోంది. 9 గంటలు పడుతోంది. - రోప్ వే నిర్మిస్తే సోన్‌ప్రయాగ్ నుంచి 36 నిమిషాల్లోనే కేదార్‌నాథ్‌కు చేరొచ్చు. గంటలో ఒక వైపునకు 1,800 మందిని చేరవేయొచ్చు.

# 10 ఏళ్లకే కిడ్నీ మార్పిడి.. 13 ఏళ్లకే బంగారు పతకాలు



పదేళ్లకే కిడ్నీ మార్పిడి చేయించుకున్న ఓ కుర్రాడు.. 13 ఏళ్లకే అవయవ మార్పిడి చేసుకున్న వారి ప్రపంచ క్రీడల్లో రెండు బంగారు పతకాలు, ఒక రజతం గెలుచుకుని చరిత్ర సృష్టించాడు. ముంబయికి చెందిన ఇషాన్ అనేకర్ స్విమ్మింగ్ పోటీల్లో ఈ ఘనత సాధించాడు. జర్మనీలోని డ్రెస్డెన్‌లో ఆగస్టులో ఈ క్రీడలు జరిగాయి. 60 దేశాల నుంచి 1,600 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొ న్నారు. 100, 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో స్వర్ణాలు, 50 మీటర్ల బటర్‌ఫ్లైలో రజతాన్ని ఇషాన్ సాధించాడు.

# ప్రగతి చక్రాలను తిప్పే హీరోలు ఇంజనీర్లు!!

● దేశ నిర్మాణంలో ఇంజనీర్ల ప్రాముఖ్యత అద్భుతం ● జీవరాశికి రక్షణ కవచం ఓజోన్ పొర ● ఓజోన్ పొరను కలిసికట్టుగా రక్షిద్దాం ● ఎన్‌టీపీసీ ఈడి చందన్ కుమార్ సమంత ● జనరల్ సెక్రెటరీ నితీష్ కుమార్, ప్రెసిడెంట్ మహేంద్ర కుమార్ ● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రగతి చక్రాలను తిప్పే హీరోలు ఇంజనీర్లు అని ఎన్‌టీపీసీ అధికారులు, ముఖ్య అతిథులు ప్రశంసించారు. ఈ మేరకు ఎన్‌టీపీసీ సంస్థలో మంగళవారం ఇంజనీర్స్ డే, ఓజోన్ దినోత్సవంని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, ఎన్‌టీపీసీ అధికారులు నితీష్ కుమార్, మహేష్ కుమార్ హాజరయ్యారు. ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత అధ్యక్షతన జరిగిన వేడుకలలో ముఖ్య అతిథులు, ఈడి మాట్లాడారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల ప్రాముఖ్యత అద్భుతం అని ఇంజనీర్ల సేవలను, ముఖ్యంగా థర్మల్ ఇంజనీర్ల కృషిని కొనియాడారు. థర్మల్ ఇంజనీర్ల అంకితభావం, ఆవిష్కరణలు, స్థిరమైన ఇంధన పరిష్కారాల రూపకల్పనలో వారి పాత్ర గురించి తెలియజేశారు. జీవరాశికి రక్షణ కవచం ఓజోన్ పొర అని అన్నారు. ఓజోన్ పొరను కలిసికట్టుగా రక్షిద్దాం అని సూచించారు. ఎన్టీపీసీ ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉందని, సుస్థిర విద్యుదుత్పత్తి ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు.



# అధిక యూరియా వాడకంపై అవగాహన



**చేజర్ల సెప్టెంబరు 16 (వార్తాప్రభ)** వరిలో అధికంగా యూరియా వాడటం వల్ల కలిగే నష్టాలను అనర్థాలను రైతులకు మండల వ్యవసాయ అధికారి టి.హిమ బిందు వివరించారు. మండలంలోని పెరుమాళ్ళ పాడు పాతపాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వరిలో అధిక యూరియా వాడకం వలన నేల లోని ఆమ్లత్వం పెరిగి నేలలోని పోషక లభ్యత తగ్గుతుందని అన్నారు. అధిక యూరియా వాడటం వలన పంట ఏపుగా పెరిగి ఎక్కువగా చేయడం ఆశించడం జరుగుతుందని. దీని కారణంగా రైతులు ఎక్కువగా పురుగుమందులు వాడకం కారణంగా సాగు సాగుబడి ఖర్చులు పెరిగి పోతాయాన్నారు. సేంద్రీయ పద్ధతిలో సాగు చేయడం వలన నేలలోని సేంద్రియ కార్బన్ పెరిగి నేల సారవంతం అవుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుజాత వివిఎలు మాధురి మమతా మరియు రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని

**పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా సెప్టెంబరు 16 (వార్తాప్రభ)** లక్ష్మీదేవిపల్లి, మండలం శ్రీనగర్ పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని, సాంబశివరావు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రతి పల్లె ప్రతి పంచాయతీ లో మౌలిక సదుపాయాల లోటు లేకుండా చూడాలనేది తమ సంకల్పం అన్నారు

## వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థికసాయం..

**మైదం మహేష్ కుటుంబానికి 5,50,000/- రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు.**

**మైదం మహేష్ ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనే..**

**ములుగు, సెప్టెంబర్:16 (వార్తాప్రభ)** ములుగు మండలంలోని మాధవరావు పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికునికి ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక సహాయం అందజేశారు. ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి , ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు . మంగళవారం రోజున మైదం మహేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పోస్టల్ బాండ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మైదం మహేష్ ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే ఆరోపించారు. ఐదు నెలల నుండి వేతనం అందడం లేదని ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు మైదం మహేష్ అధికారులను కోరినా కూడా జీవితం ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఈ ఆత్మహత్యకు కారణం కాంగ్రెస్ సర్కార్ రే కారణమని విమర్శించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణ పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గం అని అన్నారు. మంచినీళ్లు అనుకొని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోని సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఇంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కార్ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యాలు కప్పుపుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు. పారిశుద్ధ కార్మికునికి గత ఆరు నెలల వేతనం అందడం లేదని కూతురు వైద్యం చేయడానికి చేతులు చెల్లి గవ్వలేదని కుటుంబ పోషణ భారంగా మారింది మనోవేదనకు గురై పురుగుల మందు తాగి మైదం మహేష్ ఆత్మహత్య చేసుకోవడం తో ముగ్గురు ఆడపిల్లలు దిక్కు తోచని స్థితిలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉందని తెలిపారు. చనిపోయిన మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఉద్దేశంతో భిక్షాటన కార్యక్రమం చేసి ఆ మొత్తం వచ్చిన విరాళాలను 101116/- వారి కుటుంబానికి అందజేశామని అన్నారు. కేవలం ములుగులోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా సపాయి కార్మికులకు కూడా ప్రభుత్వం జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ఉందని ఆమె ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మైదం మహేష్ మరణంపై ఎంక్వయిరీ జరిపించాలని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షల రూపాయల పరిహారంతో పాటు అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరిమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 5,50,000/- రూపాయలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, పాల్లెపు శీనువాస్, లింగాల రమణారెడ్డి, లకావత్ నరసింహ నాయక్, కుడుముల లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై అశోక్ రుద్రమదేవి, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి,సినియర్ నాయకులు పోమా నాయక్, మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై అశోక్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, ములుగు మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, ములుగు మండలం ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, బైకాని సాగర్, మల్లంపల్లి మాజీ సర్పంచ్ చంద కుమారస్వామి, మాజీ ఎంపిటిసిలు దేవినేని స్వామి రావు, గొర్రె సమ్మయ్య, గండి కుమార్, మసిపెద్ది ,నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

**ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు వేముల భిక్షమయ్య**




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలను చెల్లించటంలో గత ప్రభుత్వం అనుసరించిన మోసపూరిత విధానాల్ని అనుసరిస్తుందని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు వేముల భిక్షమయ్య అన్నారు. మంగళవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఇబ్రహీంపట్నం మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని, 12వ పిఆర్సి అమలకు రెండేళ్లు ఆలస్యమైనా ఇంతవరకు మధ్యంతర భృతి ప్రకటించలేదన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏ ల బకాయిల మొత్తం 20 వేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందన్నారు. అసంబద్ధమైన తిరోగమన విధానాలతో విద్యారంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని, మూల్యాంకన విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. కూటమీ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోపే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్న ఉపాధ్యాయులకు నిరాశే మిగిలిందని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాలకృష్ణ, ప్రమీల,రాష్ట్ర కౌన్సిలర్ వీసం శ్రీధర్, రాష్ట్ర ప్రచురణాల కమిటీ కో-కన్వీనర్ కోదాటి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మందా రమేష్, అమర్ నాయక్, వేణుగోపాల్, నంద్రు సురేష్ బాబు, షేక్ జిలాని, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నిరంతరం ధైర్యంగా ముందుకు సాగాలి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** విద్యార్థులు నిరంతర అభ్యాసం, ధైర్యంగా ముందుకు సాగే దృక్పథాన్ని అలవర్చుకోవాలని నిమ్రా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ పూర్వ విద్యార్థి, శ్రీలంక సాండ్స్ యాక్టివ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్, ప్రొడక్షన్ అండ్ ఆర్ అండ్ డీ షేక్ ఖాదర్ మొహిద్దిన్ అన్నారు. జూపూడి నిమ్రా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం 'ఉత్పత్తి అభివృద్ధిలో ఆవిష్కరణలు – సవాళ్లు' అంశంపై సెమినార్ నిర్వహించారు. పరిశ్రమలో తన విశాలమైన అనుభవాన్ని మొహిద్దిన్ పంచుకున్నారు. ఉత్పత్తి అభివృద్ధి యొక్క సమగ్ర ప్రక్రియ – ఆలోచన ఆవిర్భావం నుంచి మార్కెట్ పరిశోధన, డిజైన్, ప్రోటో టైపింగ్, పరీక్షలు, విజయవంతమైన కమర్షియలైజేషన్ వరకు విశదీకరించారు. వినియోగదారుల కేంద్రిత ఆవిష్కరణ, త్వరిత నమూనాల అభివృద్ధి, పునరావృత అభివృద్ధి పద్ధతుల ప్రాధాన్యతను హైలెట్ చేశారు. కొన్ని విజయవంతమైన, విఫలమైన ప్రాజెక్టుల ఆధారంగా ప్రామాణిక ఉదాహరణలు ఇచ్చి వాటి నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జనార్దన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.మోహన్ కృష్ణ, ఫార్మాకోగ్నోసి శాఖాధ్యక్షుడు రవికుమార్, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ శాఖాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఫార్మసీ ప్రాక్టీస్ శాఖ అధ్యక్షురాలు రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- విజయవాడ ఆర్డీవో చైతన్య**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ ఆర్డీవో కె.చైతన్య సూచించారు. ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన విజిట్ చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ సర్వేలపై ఆరా తీశారు. వర్షా కాలంలో తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## పిల్లలకు అన్ని చట్టాలపై అవగాహన కల్పించాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య**

**సంగారెడ్డిజిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (వార్తాప్రభ)** ాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు ప్రభుత్వ నూతన బాలుర ఉన్నత పాఠశాల , సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు.

## స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ప్రారంభం



**గుడివాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనడానికి వేదికగా నిలిచే "స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ను" కళాశాల అధ్యక్షులు ఎల్.ఆర్.కె ప్రసాద్ ప్రారంభించి, కళాశాలలో విద్యార్థుల సృజనాత్మకత, ప్రతిభా ప్రదర్శనకు ఈ సెంటర్ తోడ్పడుతుందని తెలిపారు. అక్కినేని నాగేశ్వరరావు ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరిగ రామారావు మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి ఈ సెంటర్ దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలో విద్యార్థుల పోస్టర్ ప్రజెంటేషన్ మరియు మోడల్ ఎక్స్పో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాశాల యాజమాన్యం విద్యార్థులు ఈ స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పి. కృష్ణ ప్రసాద్, ఏ.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. పి. జే. ఎస్. కుమార్, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఐ.టి.ఐ.ల్లో నాలుగో విడత అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**గుడివాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** ప్రస్తుత విద్యా సంవత్సరానికి (2025-2026) సంబంధించి కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ ల్లో మూడవ విడత కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి నాలుగవ విడత కౌన్సిలింగ్కి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల కన్వీనర్ / ప్రిన్సిపల్ శ్రీమతి ఓ. మంజులా దేవి తెలిపారు. ఎనిమిది, పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఐటిఐ.ఏపీ.జీవోవి.ఇన్ లో దరఖాస్తులను ఈనెల 27వ తేదీ లోగా డౌన్లోడ్ చేసుకుని పూర్తిచేసి 28వ తేదీలోగా విద్యార్హత ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఐటిఐ కాలేజీలలో చేరాలి అనుకునే వారు ఈనెల 29వ తారీఖున కౌన్సెలింగ్కు అటెండ్ అవ్వాలి అలాగే ప్రైవేట్ ఐటిఐ కాలేజీల్లో చేరాలి అనుకునేవారు ఈనెల 30వ తారీఖున కౌన్సిలింగ్కు అటెండ్ అవ్వాలని తెలియపరిచారు. సందేహాలను నివృత్తి కోసం గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోని హెల్ప్ డెస్క్ ని సంప్రదించాలని, 08674-295953, 8297574757, 9346118232 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. దరఖాస్తులు పూరించే సమయంలో ఏ తప్పు రాకుండా చూసుకోవాలని కౌన్సిలింగ్ సమయంలో ఒరిజినల్ ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోతే ప్రవేశానికి అనర్హులుగా ప్రకటిస్తామని చెప్పారు.

## త్రివేణి స్కూల్ ఓపెన్ చెస్ పోటీలలో విజేతలుగా స్టేడియం చెస్ క్రీడాకారులు



**గుడివాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** ఈనెల 14వ తేదీన గుడివాడ త్రివేణి స్కూల్ నందు "అండర్-20 ఓపెన్ చెస్ పోటీలు" జరిగాయి. ఈ పోటీలలో స్టేడియం శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు వివిధ విభాగాలలో పాల్గొని విజయం సాధించినారు. వివరాల ప్రకారం అండర్-16 ఓపెన్ విభాగంలో ఏ.తిరానంద్ మొదటి స్థానం సాధించినారు. బి నందకిషోర్ రెండవ స్థానం సాధించినాడు. అండర్-14 విభాగంలో బి. ప్రవల్లిక మొదటి స్థానం సాధించినది. యస్. కుందన ప్రియ రెండవ స్థానం సాధించినది. అండర్-9 విభాగంలో యమ్. దేవాన్ష్ శ్రీ రెడ్డి మొదటిస్థానం సాధించినాడు. అండర్-8 విభాగంలో వెంకట సుజిత్ జోగి మొదటి స్థానం సాధించినాడు. షేక్ తౌఫిక రెండవ స్థానం సాధించినది. అండర్-7 విభాగంలో యమ్. పూర్వాన్స్ నాగ సాయి మొదటి స్థానం సాధించినాడు. ఆద్యా రాయ్ రెండవ స్థానం సాధించినది. ఎన్.టి.ఆర్ స్టేడియం చెస్ కోచ్ కుమారి మణి దీపిక శిక్షణలో ఈ క్రీడాకారులు విజయాన్ని సాధించినారు. ఎన్.టి.ఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు విజయం సాధించిన క్రీడాకారులను, శిక్షణ ఇచ్చిన కోచ్లను అభినందించారు.

## ఓజోన్ పొర క్షీణత మానవ మనుగడకు ప్రమాదం




**విజయవాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** "ఏ ఇతర గ్రహాలకు లేని ప్రత్యేకత భూమికి ఓజోన్ పొర ఉండటం జీవం మనుగడకు ప్రాణం" అని గోరా సైన్సు సెంటర్ డైరెక్టర్ జి.నియంత పేర్కొన్నారు. అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక నాస్తిక కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో నియంత మాట్లాడుతూ గత వంద సంవత్సరాలుగా మానవ తప్పిదాలు ఓజోన్ పొర క్షీణతకు దారి తీసాయని, ఫలితంగా సూర్యరశ్మి అధిక మొత్తంలో భూమికి చేరి గ్లోబల్ వార్మింగ్,, క్లైమేట్ ఛేంజ్కి దోహదపడిందని తెలిపారు. ఇది అధిక వేడికి, వర్షాలకు, క్లౌడ్ బరస్ట్కు దారి తీస్తోందని పేర్కొన్నారు. మానవ జీవితం దుర్భరంగా మారుతోందని గ్రహించాలని నియంత హెచ్చరించారు. గత 30సంవత్సరాలుగా ఐక్యరాజ్యసమితి పెరిగిపోతున్న గ్రీన్ హౌస్ గ్యాసుల కట్టడికి, పర్యావరణ సమతుల్యతకి ఎనలేని కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ పాఠశాల విద్యార్థులకు వాతావరణ ప్రభావంపై చిత్రలఖనం పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీగంగ, పూర్వపు ఛైర్మన్ రశ్మి, మాజీ ప్రిన్సిపాల్ దిలీప్ తదితరులు సహాయ సహకారాలు అందించారు.

## రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే రాము

### -నియోజకవర్గంలో బి.టి రోడ్ల అభివృద్ధిపై ఆర్ & బి అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలో బీటీ రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పది ప్రాంతాల్లో బీ.టీ రోడ్ల అభివృద్ధికి రూ॥ 4.5 కోట్లతో అంచనాలు రూపొందించినట్లు ఆయన తెలిపారు. గుడివాడ నియోజకవర్గంలోని బి. టి రోడ్ల అభివృద్ధిపై రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్షించారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో రోడ్ల అభివృద్ధికి రూపొందించిన అంచనాల నివేదికలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. పక్కా ప్రణాళికలతో అంచనాల రూపొందించాలని సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. పలుచోట్ల రహదారుల నిర్మాణ పనులు అలసత్వాన్ని ఆర్ అండ్ బి శాఖ సి.ఈ. విజయశ్రీ దృష్టికి ఎమ్మెల్యే రాము తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలోని ప్రజల రోడ్ల సమస్యలు పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో సి.సి. రోడ్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయన్నారు. బీ.టి. రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. రోడ్ల సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో మరమ్మత్తులు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో రోడ్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు రానున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము చెప్పారు. పలుచోట్ల మందకోడిగా జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనుల అలసత్వాన్ని ఉన్నతాధికారుల దృష్టికి ఇంటికెళ్లి వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బి డి.ఈ. జె.కామేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మున్సిపల్ ఎం.ఈ. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వీ.కే.ఆర్ & వీ.యన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా 58వ 'ఇంజినీర్స్ డే' వేడుకలు..






**గుడివాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** వీ.కే.ఆర్ అండ్ వీ.యన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతిని పురస్కరించుకుని 58వ ఇంజినీర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిధిగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్-ఐఎస్ఆర్ఓ (ఇస్రో) శాస్త్రవేత్త రాజా వి.ఎల్.ఎన్ శ్రీధర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శ్రీధర్ గారు భారత దేశ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింప చేసిన మహోన్నత వ్యక్తి సివిల్ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సాధించిన ఘనతను, దేశానికి ఇంజినీరింగ్ రంగంలో వారు చేసిన సేవను కొనియాడారు. మైసూర్ దివాన్ గా, రైల్వే మరియు పి.డబ్ల్యూ.డి శాఖలలో వారు చేసిన సాంకేతిక పురోభివృద్ధి జాతి మరువలేనిదన్నారు. సాంకేతిక రంగంలో అచంచలమైన ప్రతిభ కనబరిచిన విశ్వేశ్వరయ్య నేటి ప్రతి యువ ఇంజినీర్ కు ఆదర్శ ప్రాయులని కొనియాడారు. కళాశాల సెక్రటరి మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య మరియు అకడమిక్ డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్ లు మాట్లాడుతూ ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి ప్రముఖ ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకుని కృషి ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి.ప్రసాదరావు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సాంకేతిక నైపుణ్యాలను ప్రశంసించి మన దేశాన్ని ప్రపంచపటం లో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో వారి యొక్క పాత్ర బహు కీలకమైనదన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పోస్టర్ ప్రెజెంటేషన్ మరియు సైన్స్ ఎక్స్పో ను ఏర్పాటుచేశారు. వీటిలో అన్ని బ్రాంచ్ ల ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు సమన్వయకర్తగా మెకానికల్ విభాగాధిపతి మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. జి.వి.ఎన్.బి.ప్రభాకర్ ప్రాతినిధ్యం వహించారు. వేడుకలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎమ్.బి.ఏ అధ్యాపకులు సీ.హెచ్.శ్రావణి మరియు ఎస్.ఎన్.వి.సుష్మిత లు వక్తలుగా వ్యవహరించారు.

## ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత





**గుంటూరు,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల (స్వయం ప్రతి పత్తి )లో ఈరోజు "వరల్డ్ ఓజోన్ డే "ని పురస్కరించుకొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర కళాశాల ల పరిధిలో వక్తృత్వం ( పవర్ పాయింట్ ద్వారా ), పోస్టర్ ప్రెసెంటేషన్ పోటీలు కళాశాల వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమ%శీ% లో భాగంగా బహుమతి ప్రధానోత్సవానికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్విరాంన్మెంటల్ విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ పి బ్రహ్మాజీ రావు విచ్చేశారు. వీరు మాట్లాడుతూ ఓజోన్ పొర రక్షణ బాధ్యత అందరిదని, మానవులతో సహా సమస్త ప్రాణులు ఆరోగ్యకరంగా ఉండాలంటే ఓజోన్ పొర పరిరక్షణ చాలా అవసరమని, అంతేకాకుండా మనం పసి పిల్లలను ఎలగైతే జాగ్రత్తగా చూసుకుంటామో ఓజోన్ ని కూడా అంతే జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ,ముఖ్యం గా విద్యార్థులు ఓజోన్ గురించి పూర్తిగా తెలుసుకోవాలని తద్వారా ఓజోన్ విలువ తెలిసి బాధ్యత కూడా వస్తుందని చెప్పారు. అనంతరం వక్తృత్వం ( పి పి టి ద్వారా ) పోటీలలో ఏ స్వరాజ్య లక్ష్మీ (టి జె పి యస్ కళాశాల ), పి జయశ్రీ (సిమ్స్ కళాశాల ), కె భాగ్య రేఖ (జె కె సి కళాశాల ), కె స్రవంతి (సైంటెన్స్ కళాశాల ) ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు కన్సలేషన్, పోస్టర్ పెయింటింగ్ పోటీలలో యస్ కె నజ్నీన్ (టి జె పి యస్ కళాశాల ), యం అనూష ( విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ), జి నవ్య శ్రీ (సెయింటెన్స్ మహిళా కళాశాల ), కె వినయ్ చరణ్ (సిమ్స్ కళాశాల ) విద్యార్థులకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు కన్సలేషన్ బహుమతులు ముఖ్య అతిధులు మరియు కళాశాల సెక్రటరీ & కరస్పాండంట్, అదే విదంగా ప్రిన్సిపాల్ చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అధించడం జరిగింది.కార్యక్రమం లో వృక్ష శాస్త్ర శాఖాదిపతి పి యన్ యల్ చంద్రిక,జంతు శాస్త్రం అధ్యాపకురాలు జమ్మద్ బేగం, రసాయన శాస్త్ర శాఖాధిపతి బి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ భానుమురళీధర్, గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఇటువంటి సమాజ అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు కళాశాల కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు, అదేవిధంగా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాం సుందర్ తెలియచేశారు

## తెలుగు మరియు సంస్కృత భాషల పునర్వైభవానికి కృషి చేస్తా

### -తెలుగు మరియు సంస్కృత భాషల అకాడమి ఛైర్మన్ ఆర్డీ విల్సన్




**విజయవాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** తెలుగు మరియు సంస్కృత భాషల పరిరక్షణకు అకాడమీ ద్వారా కృషి చేస్తానని తెలుగు మరియు సంస్కృత భాషల అకాడమీ ఛైర్మన్ ఆర్డీ విల్సన్ అన్నారు. తెలుగు మరియు సంస్కృత భాషల అకాడమీ ఆధ్వర్యంలో తెలుగు మరియు సంస్కృత అకాడమీ ఛైర్మన్ ఆర్డీ విల్సన్ (శరత్ చంద్ర) తో సంపాదక, రచయితలు మరియు భాషాభిమానుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంను మంగళవారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించడం జరిగింది. సామజిక రంగంలోనే కాకుండా సాహిత్యంలో తనదైన ముద్రను వేసి, వెనుకబడిన బలహీన పేద బడుగు వర్గాల హక్కుల సాధనకై అనేక ఉద్యమాలు చేపట్టడమే కాకుండా, తన రచనలతో వార్తా పత్రికల ద్వారా తనదైన శైలిలో సమాజంలో అనేక అంశాలపై గళమెత్తిన సంఘ సంస్కర్త ఆర్.డి. విల్సన్ (శరత్ చంద్ర) అని సంపాదకులు కొనియాడారు. అనంతరం ఆర్డీ విల్సన్ (శరత్ చంద్ర) మాట్లాడుతూ తెలుగు భాషపై, సాహిత్యం పై తనకున్న మక్కువతో వైద్య రంగాన్ని ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నా తాను మాత్రం సాహిత్యం వైపే అడుగేసి సమాజాభివృద్ధికి దోహద పడే అనేక నవలలు, కథలు, నాటకాలు రచించానని తెలిపారు. అంతే కాకుండా సమాజం పై ఉన్న బాధ్యతతో సమకాలిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో పత్రికా విలేకరిగా కూడా పనిచేశానని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో తెలుగు భాష ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోనున్నదని, తెలుగు భాషా పరిరక్షణకు తెలుగు మరియు సంస్కృత భాషల అకాడమీ ద్వారా కృషి చేస్తామని హామి ఇచ్చారు. తెలుగు భాష యొక్క సౌందర్యం మాట్లాడంలో, సాహిత్యం చదవడంలో ఇమిడి ఉందన్నారు. కులానికి, మతానికి భాషను ఆపాదించవద్దని కోరారు. నడుస్తున్న చరిత్రకు సాహిత్యం ఒక సాక్షి అని అలాంటి సాహిత్యాన్ని కనుమరుగవ్వకుండా పరిరక్షించుకోవాలని సూచించారు. తెలుగు మరియు సంస్కృత అకాడమీలో పనిచేసే ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరిస్తూ, విద్యార్థులకు ఈ అకాడమీ ద్వారా మరిన్ని సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పచెప్పిన కూటమి ప్రభుత్వానికి ఆర్డీ విల్సన్ ధన్యవాదాలు తెలియచేసారు. కలెక్టర్ల సమావేశం కారణంగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రావాలని ఉన్నా రాలేకపోతున్నానని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టిన ఆర్డీ విల్సన్ ను రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమం మరియు ఆరోగ్య శాఖా మాత్యులు సత్య కుమార్ యాదవ్ ఫోన్ లో అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు , ఆదోని శాసన సభ్యులు పార్థసారథి, స్వఛ్చాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, ఏపీ లైబ్రరీ అసోసియేషన్ ఛైర్మన్ కోటేశ్వర రావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ మరియు ఇతర అసోసియేషన్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పే జానపద గేయాలు, తెలుగు సాహిత్య పాటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## 25వ వార్డును విజిట్ చేసిన మున్సిపల్ కమిషనర్ మనోహర్




**గుడివాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘంలో ఈరోజు అనగా 16-09-2025వ తేదీన మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ ఫీల్డ్ విజిట్ లో భాగంగా 25 వ (పెదఎరుకపాడు) వార్డును విజిట్ చేశారు. ఈ సందర్భంగా వార్డు కి సంబంధించిన పిజిఆర్ఎస్ ఫిర్యాదుదారునితో సదరు సమస్యను గురించి చర్చించడం జరిగినది. పెదఎరుకపాడు స్మశాన వాటిక ప్రాంగణంలో జంగిల్ క్లియరెన్స్ చేయించవల్సిందిగా సదరు సిబ్బందిని ఆదేశించడం జరిగినది. ఇటీవల పంపుల చెరువు గట్టుకు జరిగిన మరమ్మత్తులను ఇన్స్పెక్ట్ చేయడం జరిగినది మరియు హెడ్ వాటర్ వర్క్స్ నందు జరుగుతున్న అమృత్ 2.0 పనులను పరిశీలించారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాలు



**గుడివాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ క్లబ్ అధ్యక్షులు కోన రామారావు తండ్రి కీర్తిశేషులు కోన చిన్న గురవయ్య 30వ వర్ధంతి సందర్భంగా సింధూర థియేటర్ వెనుక కర్ల ఫౌండేషన్ ట్రస్ట్ వృద్ధాశ్రమం నందు వృద్ధ మాతలకు చీరా జాకెట్, మగవారికి లుంగీ, టవల్స్తో నూతన వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈ వెంకటేశ్వరరావు, పర్మినెంట్ ప్రాజెక్ట్ ఛైర్మన్ బొప్పన కుటుంబరావు, అధ్యక్షులు కోనరామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాస్, అర్జా ప్రసాద్, ట్రస్ట్ ఛైర్మన్ లింగం చిట్టిబాబు, మున్నూరు రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, కొమరోలు రామకృష్ణ, వంగపండు బ్రహ్మాజీ, కందిపల్లి సూర్యనారాయణ, మెరుగుమాల శివ రామకృష్ణ, పులుకొల్లు సత్యనారాయణ, కూరాకుల శ్రీవిష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నను దర్శించుకున్న ఇస్రో సైంటిస్ట్....



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని బెంగుళూరు ఇస్రో సైంటిస్ట్ రాజా వి.ఎల్.ఎన్. శ్రీధర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించి స్వామివారి చిత్ర పటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. తొలుత ఆయన కుటుంబం పేరిట స్వామి వారికి వేద పండితులు ప్రత్యేక పూజలను చేశారు.

## అభివద్ధికి రూ.50,708 విరాళం...



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థాన పునర్నిర్మాణ పనులకు గుడివాడ విశ్వభారతి ఉపాధ్యాయ బందం కాజ షర్మిల ద్వారా రూ.50,708 అందించారు. ఈ విరాళాల్ని గుడ్లవల్లేరు ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల ఛైర్మన్ వల్లభనేని వెంకట్రావుకు అందజేశారు. అలాగే అడుసుమిల్లి సత్య వరప్రసాద్ రూ.5,116 విరాళాన్ని అందించారు. నెహ్రూ పశువుల సంత కమిటీ ఛైర్మన్ వల్లభనేని సుబ్బారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వెనిగళ్ల నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచి అడుసుమిల్లి సుబ్బయ్య, ఆలయ ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికుడు పంద్రకోల కొండలు గుండెపోటు మృతి



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుడు పంద్రకొల కొండలు(55) గుండెపోటుతో మంగళవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో మృతి చెందారు. వీరి భార్య కూడా అనారోగ్యంతో ఇటీవలే మరణించారు. కరోనా సమయంలో కూడా వీరు ఎటువంటి భయం లేకుండా గ్రామంలో పారిశుద్ధ పనులు నిర్వహించి పలువురు కార్మికులకు ఆదర్శంగా నిలిచారని గ్రామ ప్రజలకు కొనియాడుతున్నారు. వీరి మృతి పట్ల పలువురు గ్రామ ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు.

# గాంధీ భావాలతో జీవించే గ్రామం కోసూరువారిపాలెం

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రశంస.
- నాగాయతిప్పలో గ్రామ సచివాలయం
- కోసూరువారిపాలెంలో రైతు సేవా కేంద్రం, సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే





**మోపిదేవి/అవనిగడ్డ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** మహాత్మాగాంధీ ప్రభావంతో కొనసాగుతున్న గ్రామం కోసూరువారిపాలెం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మోపిదేవి మండలంలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులు ప్రారంభించారు. నాగాయతిప్పలో ఉపాధి నిధులు రూ.43.60 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయం, కోసూరువారి పాలెంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన నూతన రైతు సేవా కేంద్రం ప్రారంభించారు. ఉపాధి నిధులు రూ.30 లక్షలు, రాజ్యసభ సభ్యునిగా మోపిదేవి వెంకటరమణ ఎంపీ లాడ్స్ నిధులు రూ.5లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.3.50 లక్షలు కలిపి, రూ.38.50లక్షలతో నిర్మించిన మూడు నూతన సీసీ రోడ్లు ప్రారంభించారు. గ్రామంలోని మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఘనంగా నివాళులు అర్పించారు. యువత కోలాహలం మధ్య పూల వర్షం కురిపిస్తూ ఎంవీ కృష్ణారావు గురించి రచయితలు రచించిన గీతాలు ఆలపిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ సచివాలయ కార్యాలయం వద్ద కోసూరువారిపాలెం కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన శత జయంతి సభలో ఆయన మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావుకు కోసూరువారిపాలెంతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలకు అనుగుణంగా జీవించే కోసూరువారి పాలెం గ్రామస్థులు సాధు జీవనం, కష్టపడి జీవించే తత్వం, ధర్మనిరతి, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారు అన్నారు. మహాత్మా గాంధీ పిలుపు మేరకు ఖద్దరు ఉత్పత్తి, వినియోగంలోనూ ఈ గ్రామం పూర్వమే ఆదర్శంగా నిలిచేదన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు అక్రమార్జన గురించి ఆలోచన లేని వారు అన్నారు. అందరి శ్రేయస్సు కాంక్షించే ఈ గ్రామ పెద్దల బాటలో నేటితరం యువత రేపటి భవిత కోసం నాటి మహోన్నత వ్యక్తిత్వ వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. తన తండ్రి మండలి వెంకట కృష్ణారావు నుంచి నేటివరకూ తమకు అండగా నిలుస్తున్న గ్రామాల్లో కోసూరువారిపాలెం ఒకటి అన్నారు. ఈ గ్రామ అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అతిథులను శత జయంతి ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు నగదు బహుమతులు ఎమ్మెల్యే చేతులమీదుగా అందచేశారు. కోసూరు గోపాలకృష్ణ మూర్తి - లక్ష్మీ కాంతమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.లక్ష విలువైన మార్చురీ బాక్సును ఎమ్మెల్యే చేతులమీదుగా గ్రామ పంచాయతీకి అప్పగించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుకు సబ్సిడీపై డ్రోన్ అందచేశారు.కార్యక్రమంలో పలువురు అధికార అనధికార ప్రముఖులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు

## క్రీ.శే. అందెల సుమలత యాదవ్ కు ఘన నివాళి



**హైదరాబాద్,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** బి. సి.యువజన నాయకుడు అందెల కుమార్ యాదవ్ సతీమణి కీర్తిశేషులు అందెల సుమలత యాదవ్ సంవత్సరికం లో పాల్గొని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఆత్మీయంగా, ఆప్యాయంగా పలకరిస్తూ అందరిలో కలిసిమెలిసి ఉంటూ తన నడవడికతో మా అందరి మనసులు గెలుచుకొని అందనంత దూరానికి వెళ్లిన మా నాయకుడు సతీమణి సుమలతమ్మ జ్ఞాపకాలలో ఎల్లప్పుడు మాతోనే ఉంటావని వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని అన్నారు. అందెల కుమార్ యాదవ్ కి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల సంఘాల రాష్ట్ర నాయకులు రామకృష్ణ గౌడ్ సీనియర్ జర్నలిస్ట్, దౌల్తాబాద్ బీసీ నాయకులు కృష్ణ యాదవ్, అందేలా సత్యనారాయణ యాదవ్, పాశం రాజు యాదవ్, గోపి నగర్ బిసి సంఘాల అధ్యక్షులు ఎస్ హరికృష్ణ చారి, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు పాములేటి యాదవ్, సంగారెడ్డి జిల్లా బీసీ సంఘం యువజన భాగమ అధ్యక్షులు పెరుగు గణేష్ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్ అందెల కిరణ్ యాదవ్, అందేలా కిషోర్ యాదవ్, పులి సాయి యాదవ్, కొడకంచి శ్రీశైలం యాదవ్, అందేలా వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కీర్తిశేషులు అందేలా సుమలత కి శ్రద్ధాంజలి తెలిపారు

## గ్రామంలో పర్యటించిన జిల్లా మలేరియా అధికారి మోతిలాల్



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామం లో తుపాన్ కాలానిలో ఆదివారం రాత్రి డెంగ్యూ లక్షణాలతో మృతి చెందిన యువతి పెద్ది. రూప. కుటుంబ సభ్యులను మంగళవారం వివరాలు అడిగి తెలుసుకొని రిపోర్టులను జిల్లా మలేరియా అధికారి మోతిలాల్ పరిశీలించారు. అనంతరం తుఫాన్ కాలనీలో శానిటేషన్ చేపిచ్చడంతోపాటు దోమల మందు పిచికారి చేయించారు..ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతి లక్ష్మి, పెనుగంచిప్రోలు పీహెచ్ సి డాక్టర్ నాగరాణి, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## బిషప్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులుగా ముత్తాబత్తుల



**కాకినాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** కాకినాడ సిబియం కౌంపాండ్ నందు భారత బిషప్ కౌన్సిల్, ఇంటర్ నేషనల్ కౌన్సిల్ ఎన్నిక సమావేశం జరిగింది. ఏపీ బిషప్ కౌన్సిల్,భారతదేశం కౌన్సిల్ ఇంటర్నేషనల్ వ్యాప్తంగా అధికార ప్రతినిధులు దేశ, రాష్ట్ర,జిల్లా వ్యాప్తంగా ఈ సమావేశానికి విచ్చేశారు. ఈకార్యక్రమంలో బిషప్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులుగా ముత్తాబత్తుల రత్నకుమార్ ఎన్నుకున్నారు ఇప్పటి నుండి 2030 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బిషప్ కౌన్సిల్ కర్ణాటక నార్త్, సౌత్ ఇండియా కౌన్సిల్ బిషప్ లు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు ఏపీ బిషప్ కౌన్సిల్ అధ్యక్షుడు బాలరాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

## శ్రీ స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఓజోన్ దినోత్సవం




**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** ఓజోన్ దినోత్సవం పురస్కరించుకొని స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నక్క బాబురావు మాట్లాడుతూ ఓజోన్ పొర ప్రపంచానికి ప్రమాదకరమైన సూర్యకిరణాలు తగలకుండా కాపాడుతున్నదని, ఇటీవల పెరుగుతున్న కాలుష్యం వలన తరిగిపోతున్నదని ఆందోళనలు వెలిబుచ్చారు. సైన్సు ఉపాధ్యాయులు ఉష , నాగజ్యోతి, స్వర్ణలత, స్వాతి, స్వాతిశిల్ప ఓజోన్ పొర గురించి విద్యార్థినులకు వ్యాసరచన చిత్రలేఖనము పోటీలను నిర్వహించారు. ఓజోన్ సింబల్ ఆకారంలో విద్యార్థులు, వివిధ ఆకారాలను ప్రదర్శించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు వేగినేటి వెంకటరమణ ఆధ్వర్యంలో విద్యార్థులు గుండ్రంగా నిలబడి, మానవహారాన్ని ఏర్పాటు చేసి ఓజోన్ ప్రాధాన్యత గురించి నినాదాలు చేశారు. ఉపాధ్యాయులు గొడుగులు పట్టుకొని భూమిని ఓజోన్ పొర కాపాడుతున్న విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాణి , త్రివేణి , ప్రమీల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రోడ్డు ను అక్రమించడం తో ఇబ్బందులు పడుతున్న భక్తులు గ్రామ ప్రజలు

-పట్టించుకోని పంచాయతీ, దేవస్థానం, పోలీస్ అధికారులు



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** ఉమ్మడి తెలుగు రాష్ట్రం లో లక్షలాది మంది ఈ పుణ్యక్షేత్రం మైన పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న భక్తులు కోర్కెలు తీర్చే శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వద్ద మొదటి గేటు ప్రక్కన రోడ్డు ను అక్రమణ చేసి వ్యాపారాలు నిర్వహించడం వలన భక్తులు, గ్రామ ప్రజలు రోడ్డు పై వెళ్లే పరిస్థితి లేదు. అలాగే వాహనాల రాకపోకలకు ఏంతో ఇబ్బంది కలుగుతున్న ఆలయ అధికారులు,గ్రామ పంచాయతీ,అధికారులు , పోలీసులు వారు గానీ రోడ్డును అక్రమంగా ఆక్రమించి వారిపై తగు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికయినా ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు....

# మంగళగిరిలో రూపుదిద్దుకుంటున్న 'మోడల్ లైబ్రరీ'

- మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో,1.30కోట్ల వ్యయంతో ఆధునిక వసతుల కల్పన
- పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యేవారికి ఓ వరం,ఈ నెలాఖరుకల్లా పూర్తికానున్న పనులు



**మంగళగిరి,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** మంగళగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లోనూ మోడల్ గా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ ముందుకుసాగుతున్నారు. ఏ పని మొదలుపెట్టినా పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపడుతున్నారు. యువత తమ సామర్థ్యాలకు తగ్గట్టుగా ఉద్యోగాలు సాధించాలంటే పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభను కనబరిస్తేగాని సాధ్యంకాదు. ప్రధానంగా పోటీపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను దృష్టిలో పెట్టుకుని మంగళగిరి శివాలయం పక్కనే గల గుంటూరు జిల్లా గ్రంథాలయసంస్థ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రతిదీ ఓ మోడల్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పూర్తిస్థాయి వసతులతో గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టారు. ఒక కోటి 30 లక్షల అంచనావ్యయంతో రెండతస్తుల గ్రంథాలయ భవన నిర్మాణ పనులు ఈ నెలాఖరుకల్లా పూర్తిచేయాలనే లక్ష్యంతో చురుగ్గా పనులు కొనసాగుతున్నాయి. ఫస్ట్ ఫ్లోర్ లో పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే ఉద్యోగార్థులకు రెండు క్లాస్ రూములు నిర్మిస్తున్నారు. ఇందులో కాంపిటీటివ్, సాఫ్ట్ స్కిల్స్ (స్పోకెన్ ఇంగ్లీష్) వంటి తరగతులు నిర్వహిస్తారు. అలాగే డిజిటల్ లైబ్రరీ.. 20 కంప్యూటర్లు ఏర్పాటుచేస్తున్నారు. అన్ని పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు అవసరమైన బుక్స్ అందుబాటులో వుంచుతారు. ఇక గ్రౌండ్ ఫ్లోర్ లో పిల్లలకు ఉపయోగపడేవిధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అలాగే నిత్యం లైబ్రరీకి వచ్చే చదువరులకోసం వివిధ దిన పత్రికలు, వార, మాసపత్రికలు అందుబాటులో వుండేవిధంగా రీడింగ్ రూమ్ ఉంటుంది. ఈ విజ్ఞానభాండాగారం భవననిర్మాణం పూర్తయితే పెద్దనగరాలకు దీటుగా మౌలికవసతులు సమకూరుతాయి. మంగళగిరిలో ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయ భవనం పునర్నిర్మాణం పనులు పూర్తయితే తమకు ఎంతో ప్రయోజనకరంగా వుంటుందని నిరుద్యోగ యువత హర్షం వ్యక్తంచేస్తోంది.

## స్పందన లో శేషకుమార్ ఆధ్వర్యంలో మంత్రి సత్య కుమార్ జన్మదినోత్స వేడుకలు




**గన్నవరం,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గన్నవరం మండలం దావాజిగూడెం నందు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో మంగళవారం నాడు మానసిక దివ్యాంగుల మధ్య బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ శేషుకుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య వైద్య కుటుంబ శాఖ మాత్యులు సత్య కుమార్ జన్మదినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఎస్ శేషు కుమార్ మాట్లాడుతూ స్పందన మానసిక వికాస కేంద్రంలో బిజెపి జాతీయ నాయకులు ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ మాత్యులు సత్య కుమార్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్,సెక్రటరీ రజిత వెంకట్ జీవితాన్ని పణంగా పెట్టి జీవితమే ఇదీ అనుకొని వారు చదివిన ఉన్నత చదువులు లకు పెద్దపెద్ద కార్పోటు సంస్థలు రెడ్ కార్పెట్ పరుస్తారని అలాంటివి ఏవి వద్దనుకుని ఈ సమాజంలో మనలాంటి తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలు ఎవరైతే మానసిక రుగ్మత గురవుతారో వారిని గుర్తించి జీవితాన్నిచ్చి సక్రమార్గములో పెట్టాలని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ఆశయం చాలా గొప్పదని శేషు కుమార్ గారు అన్నారు. సమాజ సేవలో నిజంగా జీవితాన్ని అంకితం చేస్తారో వారి ఒక్క పిలుపుతో మనమంతా స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఉన్నత విలువలు,ఆశయాలతో ఈ సమాజానికి ఎంతో గొప్ప సేవలు చేస్తున్న వెంకట్ సేవా కార్యక్రమాలకు తమంతా అండగా ఉంటామని ఆయన అన్నారు. స్పందన లాంటి సంస్థలను దేశానికి పరిచయం చేయవలసిన అవసరం ఉందని ఆరోగ్య వైద్య శాఖామాత్యులు సత్యకుమార్ అవకాశం ఇస్తే స్పందనకి ఏదో ఒక రోజు ఆయనను ఆహ్వానిస్తామని శేషు కుమార్ తెలిపారు. స్పందన లో అడుగుపెట్టడం నా పూర్వజన్మ సుకృతమని ఈ సంస్థ దేవాలయం లా భావిస్తున్నామని ఈ సమాజానికి గొప్ప సేవలు చేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ను శేషుకుమార్ అభినందించారు. గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య మాట్లాడుతూ స్పందన మానసిక వికాస కేంద్రం లో ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసి ఎంతో మంది దివ్యాంగుల జీవితల్లో వెలుగు నింపడం అభినందనీయమని ఆమె అన్నారు. స్పందన లాంటి సంస్థకు చేయూత అందించాలని నిడమర్తి సౌజన్య పిలుపునిచ్చారు. శేషు కుమార్ కి, సౌజన్య కి సంస్థ సెక్రటరీ రజిత వెంకట్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం స్పందన బాలలకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు పండ్లు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు , సీనియర్ నాయకులు మొర్ల మహీధర్ ,సి.హెచ్ రాజేష్,కొల్లి సురేష్,బాజీ తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరిపేటలో సాధారణ పరిస్థితి!

- అయినా కొనసాగుతున్న ప్రత్యేక బృందాల పర్యవేక్షణ
- కేర్ అండ్ షేర్ మెడికల్ క్యాంపులో కేసులు సున్నా
- న్యూ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న 31 మంది
- నిలకడగా డయేరియా బాధితుల ఆరోగ్య పరిస్థితి
- ప్రతిఒక్కరినీ పలకరించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** డయేరియాతో కలవరపాటుకు గురైన విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేటలో పరిస్థితులు చక్కబడ్డాయి. కేర్ అండ్ షేర్ స్కూల్లోని వైద్య శిబిరంలో మంగళవారం ఓ వ్యక్తి కోలుకొని ఇంటికి వెళ్లడంతో ప్రస్తుతం అక్కడ బాధితులు ఎవరూ లేరు. అదేవిధంగా న్యూ జీజీహెచ్‌లో 31 మంది చికిత్స పొందుతుండగా వారందరి పరిస్థితి నిలకడగా ఉంది. ఇప్పటివరకు 302 మంది చికిత్స తీసుకొని డిశ్చార్జ్ అయ్యారు. మంగళవారం ఉదయం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు హాజరుకావడానికి ముందు కలెక్టర్ లక్ష్మీశ ఆర్ఆర్‌పేటలోని మెడికల్ క్యాంపును, కాన్ఫరెన్స్ పూర్తయ్యాక న్యూ జీజీహెచ్‌ను సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ప్రతిఒక్కరినీ పలకరించి, భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిస్థితి పూర్తి అదుపులో ఉన్నప్పటికీ డీఎంహెచ్‌వో, ఇతర జిల్లా అధికారుల నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. డయేరియాతో పాటు సీజనల్ వ్యాధుల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డు సచివాలయ స్థాయిలో ఇంటింటి అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని తాగడం, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి చిన్నచిన్న జాగ్రత్తలు వ్యాధుల బారిన పడకుండా చేస్తాయని.. ఈ విషయంలో మాత్రం ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. అధికారులు, సిబ్బంది ఇస్తున్న సూచనలను తు.చ. తప్పకుండా పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆసుపత్రి అధికారులు తదితరులు ఉన్నారు.

## కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు మన సంస్కృతి

- తెల్లపొనికి, అంకుడు చెట్ల పంపకానికి ప్రత్యేక ప్రాజెక్టు
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజ్ఞప్తిపై సీఎం హామీ



**విజయవాడ, సెప్టెంబరు 16 (వార్తాప్రభ) :** కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు మన సంస్కృతి అని.. ఈ బొమ్మలు తయారుచేసే కళాకారులకు అవసరమైన తెల్లపొణికి, అంకుడు చెట్ల పెంపకానికి ప్రత్యేక ప్రాజెక్టుతో ముందుకు వెళ్లాల్సిన అవసరముందని, ఇందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు కృషిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఏపీ రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న 4వ జిల్లా కలెక్టర్ల సదస్సు రెండో రోజు మంగళవారం జరిగిన చర్చల సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడారు. కొండపల్లి బొమ్మల తయారీకి అవసరమైన తెల్లపొణికి చెట్లు అడవుల్లో అంతరించిపోతుండటంతో కళాకారులు ఇబ్బందిపడుతున్నారని.. ఈ బొమ్మల తయారీపై ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, భౌగోళిక గుర్తింపు (జీఐ) పొందిన కొండపల్లి బొమ్మల ఖ్యాతి ఘనమైనదని పేర్కొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు మన సంస్కృతి అని.. ఈ కళలను, కళాకారులను కాపాడుకోవాల్సిన అవసరముందని, ప్రత్యేక ప్రాజెక్టుతో బొమ్మల తయారీకి అవసరమైన చెట్లను పెంచి, కలపను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం కృషిచేయనున్నట్లు తెలిపారు. ఇందుకు రెండు జిల్లాల కలెక్టర్లు దృష్టిసారించాలని సీఎం అన్నారు. హస్తకళాకారులకు అవసరమైన కలపను అందుబాటులో ఉంచేందుకు కృషిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## భవిష్యత్తుకు బాట డిజిటల్ గ్రంథాలయాలు

(సి.హెచ్.ప్రతాప్)

ఒకప్పుడు మన గ్రామాలకు, నగరాలకు జ్ఞాన కేంద్రాలుగా వెలుగొందిన గ్రంథాలయాలు ఇప్పుడు నిర్లక్ష్యానికి, నిస్సత్తువకు గురై నిశ్శబ్దంగా మూలన పడి ఉన్నాయి. ఒకప్పుడు పాఠక లోకానికి దారి చూపిన ఈ విజ్ఞాన ఆలయాలు, నేటి డిజిటల్ యుగానికి అనుగుణంగా మారకపోవడం వల్ల తమ ఉనికినే కోల్పోయే ప్రమాదంలో ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని గ్రంథాలయాల దుస్థితి వర్ణనాతీతం. కనీస సదుపాయాలు లేక, మురికిగా, పాతపడిన పుస్తకాలతో అవి కేవలం ఒక పాత భవనంగా మిగిలిపోయాయి. విద్యుత్తు, ఇంటర్నెట్ లేని చీకటి గదులు, తగినంత సిబ్బంది లేకపోవడం వంటి సమస్యలు యువతను గ్రంథాలయాల వైపు అడుగు వేయకుండా నిరోధిస్తున్నాయి. ఈ పరిస్థితి మారాలంటే, గ్రంథాలయాల ఆధునికీకరణ తప్పనిసరి. డిజిటల్ పుస్తకాలు, ఈ-లైబ్రరీలు అందుబాటులోకి వస్తే, విద్యార్థులు క్షణాల్లో విస్తారమైన సమాచారాన్ని పొందగలరు. కంప్యూటర్లు, హై-స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాలు ఉంటే, గ్రామీణ విద్యార్థులు కూడా పట్టణ విద్యార్థులతో సమానంగా పోటీ పరీక్షలకు సన్నద్ధం కావచ్చు. ఇది పేద విద్యార్థులకు ఒక వరం లాంటిది. పుస్తకాలు కొనలేని ఆర్థిక స్థితిలో ఉన్నవారు కూడా ఆధునిక గ్రంథాలయాల ద్వారా అనేక రకాల పాఠ్యపుస్తకాలు, సాహిత్యం, విజ్ఞాన కోశాలు చదువుకునే అవకాశం దక్కుతుంది. ఇది వారి భవిష్యత్తుకు ఒక కొత్త మార్గాన్ని చూపుతుంది. గ్రంథాలయాలను కేవలం పుస్తకాల గదులుగా కాకుండా, బహుళ ప్రయోజన జ్ఞాన కేంద్రాలుగా మార్చాలి. పుస్తకాల డిజిటైజేషన్, బహుళ భాషల్లో ఆడియో పుస్తకాలు, విజువల్ లెర్నింగ్ మెటీరియల్ వంటివి అందుబాటులో ఉంచాలి. ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి మార్గాలపై అవగాహన సదస్సులు కూడా గ్రంథాలయాల ద్వారా నిర్వహించవచ్చు. ఇది విద్యార్థులకే కాక, నిరుద్యోగులకు, వృత్తినిపుణులకు, మహిళలకు, వృద్ధులకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది. సమగ్రంగా చెప్పాలంటే, ప్రతి గ్రామంలో ఒక ఆధునిక గ్రంథాలయం ఉండడం అంటే, ఆ గ్రామంలో జ్ఞానం, అభివృద్ధిలకు కేంద్రబిందువు ఉండటమే. ఇది తరతరాలకు మార్గదర్శనం చేస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థలు కలిసికట్టుగా కృషి చేయాలి. అప్పుడే గ్రామీణ విద్యావ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పు వస్తుంది. గ్రంథాలయాలను మళ్లీ వెలుగులోకి తీసుకురావడమే మన భవిష్యత్తుకు పునాది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188